# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 4, సంచిక 2 | జనవరి, 2024 | పుటలు 22


## లేఖ పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు!

## 10 సంవత్సరాల క్యాలెండర్

ఎరుపు రంగులో ఉన్నవి లీప్ సంవత్సరాలు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 2020 | జూన్ | అక్టోబర్ | మే | జనవరి, ఏప్రిల్, జూలై | ఫిబ్రవరి, ఆగస్టు | మార్చి, నవంబర్ | సెప్టెంబర్, డిసెంబర్ |
| 2021 | ఫిబ్రవరి, మార్చి, నవంబర్ | ఏప్రిల్, జూలై | జనవరి, అక్టోబర్ | సెప్టెంబర్, డిసెంబర్ | మే | ఆగస్టు | జూన్ |
| 2022 | ఆగస్టు | సెప్టెంబర్, డిసెంబర్ | ఏప్రిల్, జూలై | జూన్ | జనవరి, అక్టోబర్ | మే | ఫిబ్రవరి, మార్చి, నవంబర్ |
| 2023 | మే | జూన్ | సెప్టెంబర్, డిసెంబర్ | ఫిబ్రవరి, మార్చి, నవంబర్ | ఏప్రిల్, జూలై | జనవరి, అక్టోబర్ | ఆగస్టు |
| 2024 | జనవరి, ఏప్రిల్, జూలై | ఫిబ్రవరి, ఆగస్టు | మార్చి, నవంబర్ | మే | జూన్ | సెప్టెంబర్, డిసెంబర్ | అక్టోబర్ |
| 2025 | సెప్టెంబర్, డిసెంబర్ | మే | ఆగస్టు | జనవరి, అక్టోబర్ | ఫిబ్రవరి, మార్చి, నవంబర్ | జూన్ | ఏప్రిల్, జూలై |
| 2026 | జూన్ | జనవరి, అక్టోబర్ | మే | ఏప్రిల్, జూలై | ఆగస్టు | ఫిబ్రవరి, మార్చి, నవంబర్ | సెప్టెంబర్, డిసెంబర్ |
| 2027 | ఫిబ్రవరి, మార్చి, నవంబర్ | ఏప్రిల్, జూలై | జనవరి, అక్టోబర్ | సెప్టెంబర్, డిసెంబర్ | మే | ఆగస్టు | జూన్ |
| 2028 | మే | జూన్ | సెప్టెంబర్, డిసెంబర్ | మార్చి, నవంబర్ | జనవరి, ఏప్రిల్, జూలై | అక్టోబర్ | ఫిబ్రవరి, ఆగస్టు |
| 2029 | జనవరి, అక్టోబర్ | ఫిబ్రవరి, మార్చి, నవంబర్ | జూన్ | ఆగస్టు | సెప్టెంబర్, డిసెంబర్ | ఏప్రిల్, జూలై | మే |

| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆది | | 7 | 14 | 21 | 28 | | 4 | 11 | 18 | 25 | 31 | 3 | 10 | 17 | 24 | | 5 | 12 | 19 | 26 | 30 | 2 | 9 | 16 | 23 | 1 | 8 | 15 | 22 | 29 | | 6 | 13 | 20 | 27 |
| సోమ | 1 | 8 | 15 | 22 | 29 | | 5 | 12 | 19 | 26 | | 4 | 11 | 18 | 25 | | 6 | 13 | 20 | 27 | 31 | 3 | 10 | 17 | 24 | 2 | 9 | 16 | 23 | 30 | | 7 | 14 | 21 | 28 |
| మంగళ | 2 | 9 | 16 | 23 | 30 | | 6 | 13 | 20 | 27 | | 5 | 12 | 19 | 26 | | 7 | 14 | 21 | 28 | | 4 | 11 | 18 | 25 | 3 | 10 | 17 | 24 | 31 | 1 | 8 | 15 | 22 | 29 |
| బుధ | 3 | 10 | 17 | 24 | 31 | | 7 | 14 | 21 | 28 | | 6 | 13 | 20 | 27 | 1 | 8 | 15 | 22 | 29 | | 5 | 12 | 19 | 26 | 4 | 11 | 18 | 25 | | 2 | 9 | 16 | 23 | 30 |
| గురు | 4 | 11 | 18 | 25 | | 1 | 8 | 15 | 22 | 29 | | 7 | 14 | 21 | 28 | 2 | 9 | 16 | 23 | 30 | | 6 | 13 | 20 | 27 | 5 | 12 | 19 | 26 | | 3 | 10 | 17 | 24 | 31 |
| శుక్ర | 5 | 12 | 19 | 26 | | 2 | 9 | 16 | 23 | 30 | 1 | 8 | 15 | 22 | 29 | 3 | 10 | 17 | 24 | 31 | | 7 | 14 | 21 | 28 | 6 | 13 | 20 | 27 | | 4 | 11 | 18 | 25 | |
| శని | 6 | 13 | 20 | 27 | | 3 | 10 | 17 | 24 | 31 | 2 | 9 | 16 | 23 | 30 | 4 | 11 | 18 | 25 | | 1 | 8 | 15 | 22 | 29 | 7 | 14 | 21 | 28 | | 5 | 12 | 19 | 26 | |

ఆకుపచ్చ నెలలకు 31 రోజులు ఉంటాయి | నీలం రంగు నెలలకు 30 రోజులు ఉంటాయి | ఎరుపు రంగు నెలలకు 29 రోజులు ఉంటాయి | గులాబీ రంగు నెలలకు 28 రోజులు ఉంటాయి

## ఈ సంచికలో...


కీర్తి కిరీటాలు...................... 2-3
సంపాదకీయం ......................4
ముఖాముఖీ.........................4
బహిరంగ వేదిక .....................5
ఆలంబన క్షేత్రం................ 6-8
తెలంగాణ .......................9-10
ఏ.ఐ.ఎస్.కే.ఏ........................10
ఆంధ్ర ప్రదేశ్.................. 11-14
ఢిల్లీ, ఛత్తీస్గఢ్ .......................15
జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ ....16
కలం స్నేహితులు ...................17
వివాహ వేదిక ........................18
ప్రతిభాస్థలి.............................. 19
భువన కరణం ....................... 19
ఆరోగ్యమస్తు ...........................20
భూగ్రహాన్ని కాపాడుదాం ......20
మన సంపదలు ..................... 21
మీ మాట!.............................. 21





## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

SISTAKARANAM IKYAVEDIKA
శిష్టకరణం ఐక్యవేదిక

www.skiv.online

# కీర్తి కిరీటాలు

## డా. శ్రీకాంత్ కు గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ అవార్డు




ఇంటర్నేషనల్ వలంటీర్ డే సందర్భంగా మార్కాపూర్ కేంద్రంగాగల గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ సంస్థ వారు రాష్ట్రవ్యాప్తంగా కొంతమంది ప్రముఖులకు గ్లోబల్ మొబిలిటీ సోషల్ ఇంపాక్టు అవార్డులు 2023 ప్రదానం చేశారు. ఆ అవార్డు అందుకున్న వారిలో విశాఖపట్నానికి చెందిన మన శిష్టకరణం, సంఘసేవాభిలాషి అయిన డా. డబ్బీరు శ్రీకాంత్ ఒకరు.

## "ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్" చలన చిత్రం లో శ్రీ ఎస్ ఎస్ పట్నాయక్

తే. 8/12/23 న విడుదలైన తెలుగు చలనచిత్రం "ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్" (Extraordinary Man) ప్రముఖ సినీ హీరో నితిన్, హీరోయిన్ శ్రీ లీల, మరియు సీనియర్ నటులు శ్రీ రాజశేఖర్, బ్రహ్మజీ, మరో నటుడు మనవాడు హర్షవర్ధన్ నటించిన చిత్రం వివిధ థియేటర్లలో విడుదలై దూసుకుపోతుంది.

ఈ చిత్రానికి ఉత్తరాంధ్ర యాసలో కొన్ని డైలాగ్స్ వ్రాయమని మన వర్ధమాన సినీ దర్శకులు మరియు హీరో రచయిత అయిన శ్రీ సదాశివుని శ్రీనివాస్ (ఎస్ ఎస్ పట్నాయక్ ) ను దర్శకులు కోరారు. వెంటనే మన పట్నాయక్ నటించి మెప్పించి, ఉత్తరాంధ్ర యాస కురిపించిన, శ్రీ ఎస్ ఎస్ పట్నాయక్ కి అభినందనలు తెలియజేస్తూ, ముఖ్యంగా ఈయనకి మన కులం పై ఉండే అభిమానం ఎంతో చూద్దాం.

ఇందులో పాత్రధారుల పేర్లు: ఒకరి పేరు పట్నాయక్, మరొకరి పేరు మహంతి, ఇంకొకరి పేరు పాత్రో. ఎంత చక్కగా ఉన్నాయి కదా ఈ పాత్రదారుల పేర్లు?

ఆల్ ద బెస్ట్ శ్రీనివాస్. ఈ సినిమా దిగ్విజంగా దూసుకుపోవాలని 'లేఖ' ఆశిస్తుంది.





## కార్టూనిస్టుల పిక్నిక్ లో 'లాల్ ' కు పలు బహుమతులు

03-12-2023 నాడు విజయవాడలో ఘనంగా జరిగిన తెలుగు కార్టూనిస్టుల పిక్నిక్ కు హాజరయి, పలుపోటీలలో పాల్గొని లక్కీ డిప్ లో ప్రథమ బహుమతిని, మరో పోటీలో ప్రథమ బహుమతిని, ఇంకో పోటీలో ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్న విశాఖపట్నానికి చెందిన మన శిష్టకరణం కార్టూనిస్టు లాల్ (సదాశివుని లక్ష్మణరావు, ప్రచారకార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణంసంఘం).



## డా. భీమారావుకు జీవన సాఫల్య పురస్కారం

డాక్టర్ రఘుపాత్రుని భీమారావుకు ఈ ఏడాది ఐ.ఐ.ఎం.ఈ జీవన సాఫల్య పురస్కారం లభించింది. ఖనిజ పరిశ్రమల రంగంలో 45 ఏళ్ల సుదీర్ఘ అనుభవం కలిగిన ఆయనకు ఈ సత్కారం అందజేశారు. స్థానిక భారతీయ ఖనిజ ఇంజనీర్ల సంస్థ అధ్యక్షుడు డాక్టర్ బి.కె. శత్పతి ఆయన ను సన్మానించి జీవిత సాఫల్య పురస్కారం అందజేశారు.




INDIAN INSTITUTE OF MINERAL ENGINEERS
BHUBANESWAR CHAPTER
C/o Mineral Processing Department, CSIR-Institute of Minerals and Materials Technology
Bhubaneswar – 751013, Odisha, India
Phone: 0674-2379428

President
Dr. B. K. Satpathy

Vice President
Dr. A. K. Sahu

Hon. Secretary
Dr. Alok Tripathy

Hon. Jt. Secretary
Dr. S. K. Behera

Hon. Treasurer
Mr. N. Ray

Date: 15-11-2023

To

**Dr. R. Bhima Rao**
Ex. Chief Scientist
CSIR-IMMT Bhubaneswar

**Sub: Lifetime Achievement Award 2023**

Dear Sir,

Congratulations!!

We are pleased to inform you that the Award Selection Committee of IIME Bhubaneswar Chapter has, recommended your name for the **"Lifetime Achievement Award 2023"** You will be felicitated at the **Annual General Body Meeting (AGBM) 2023** to be held at the Hotel **Swosti Premium, Jaydev Vihar, Bhubaneswar on 10th December 2023 Sunday at 6.00 P.M.**

## సాంఘికశాస్త్ర ఫోరం సహకార్యదర్శిగా శ్రీ తిరుమలరావు



సాంఘికశాస్త్ర సమున్నతికి, విద్యార్థులకు గుణాత్మక విద్యాసాధనకు ఆంధ్రప్రదేశ్ సాంఘిక శాస్త్రోపాధ్యాయుల ఫోరం పదిమందితో ఏర్పడగా, ఆ కార్యవర్గంలో సహకార్యదర్శిగా వేని ఎం.పి.యు.పి పాఠశాల సాంఘిక శాస్త్రోపాధ్యాయులు శ్రీ కుదమ తిరుమలరావు ఎంపికయ్యారు.

శ్రీకాకుళం జిల్లా, కొత్తూరు మండలం, కడుము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రోపాధ్యాయునిగా పనిచేస్తున్నారు.

## వనసమారాధనలో డాక్టర్ సురేష్ బాబు సన్మానం

గాజువాక శిష్టికరణ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కే గౌరీ ప్రసాద్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఏరియాలో గల పాత కనితి శివాలయములో జరిగిన వనసమారాధనలో భాగంగా మెడికల్ క్యాంపునకు వచ్చిన సామాజిక ప్రజా వైద్యులు - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు, శ్రావణి అక్కడికి వచ్చిన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు చేసిన ఉచిత వైద్య సేవ శిబిరాలు, వృద్ధాశ్రమ వైదసేవలు, గిరిజన గ్రామాల వైద్య సేవలను గుర్తించి ఈ శిష్టకరణ కార్యవర్గము డాక్టర్ కుపిలి సురేష్ బాబు ని ఘనంగా సత్కరించారు. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ తన ఉచిత వైద్య సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని, తనకు ఈ వైద్య శిబిరము నిర్వహించుటకు అవకాశం ఇచ్చిన అధ్యక్షులు శ్రీ బలివాడ సత్యారావు, శ్రీ బాసంగి తిరుపతిరావు మరియు సంపూర్ణ కార్యవర్గము తన కృతజ్ఞతలు తెలియజేశారు.



# కీర్తి కిరీటాలు

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గుర్తించిన కార్యక్రమంలో పాలకొండ చిన్నారి



ఈనెల 24 తేదీన హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో భరత్ ఆర్ట్స్ అకాడమీ మరియు ఎ.బి.సి ఫౌండేషన్ అద్వర్యంలో కూచిపూడి కళావైభవం మహాబృంద నాట్యం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ పట్టణానికి చెందిన కొండదాడి ఐతిహ్య ఆహుతుల మన్ననలు పొంది గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో తన పేరు నమోదు చేసుకుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు సీతక్క మరియు జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తన ప్రదర్శనలతో నర్తనబాల, నాట్య మయూరి, నర్తన కౌశల్య బిరుదులు పొందిన చిన్నారి ఈ సత్కారముతో మరిన్ని ప్రదర్శనలకు సిద్ధమవుతోంది. ఈ మహా కార్యక్రమం ఆహూతులను ఆకట్టుకుందని నాట్యచారిని జి. వనజ చంద్రశేఖర్ తెలిపారు. ఈ ఈవెంట్‌ను గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గుర్తించారని సర్టిఫికేట్ త్వరలో అందజేస్తారని ఆమె అన్నారు.



వృత్తిరీత్య తల్లిదండ్రులు విజయవాడలో స్థిరపడడంతో తన మూడవ సంవత్సరం నుండి కూచిపూడి నృత్యాన్ని నేర్చుకుంటూ నలుదివ్వెల చాటుతున్న చిన్నారి ఐతిహ్య కృషి మరువలేనిది. సింహాచలం, శ్రీశైలం, ఆనం కళాక్షేత్రం రాజమండ్రి, భీమలింగేశ్వర స్వామి ఆలయం భీమవరం, ద్వారకా తిరుమల, వాడపల్లి, ఐనవిల్లి, విజయవాడ దుర్గమ్మ సన్నిధి, వేలూరు స్వర్ణ దేవాలయం, అంతర్వేది, ద్వారపూడి ఇంకా అనేక ప్రముఖ దేవాలయాల్లో తన ప్రదర్శనలు ఇచ్చి అందరి ఆశీస్సులు ఈ చిన్నారి పొందింది. ఆధునిక నృత్యాలు రాజ్యమేలుతున్న ఈరోజుల్లో సంప్రదాయ కూచిపూడి నృత్యాన్ని నేర్పడంలో ఐతిహ్య గురువు జి. వనజ చంద్రశేఖర్ మరియు తల్లిదండ్రులు కృషి చిరస్మరణీయం.

## నాటకోత్సవ, రంగస్థల పురస్కారలకు న్యాయ నిర్ణేతగా శ్రీ మానాపురం



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈనెల 23 నుంచి 29 వరకు గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ డవలప్ మెంట్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న నంది నాటకోత్సవాలకు న్యాయ నిర్ణేతగా పాలకొల్లు కళా పరిషత్ వ్యవస్థాపకులు శ్రీ మానాపురం సత్యనారాయణ నియమితులైయ్యారు.




అలాగే ప్రభుత్వ ప్రతి ఏడాది కళాకారుకు ఇచ్చే ఎన్టీఆర్ రంగస్థల పురస్కారం, నాటక సంస్థల కు ఇచ్చే డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పురస్కారాలు ఎంపికకు న్యాయ నిర్ణేతగా రాష్ట్ర ప్రభుత్వం శ్రీ మానాపురంను నియమించింది.

ఈ గౌరవానికి మానాపురం సత్యనారాయణకు 'లేఖ' అభినందనలు.

## శ్రీమతి లక్ష్మీ ప్రసన్నకు రీసెర్చ్ ఎక్సలెన్స్ అవార్డు







శ్రీమతి వై లక్ష్మీ ప్రసన్న, గోకరాజు రంగరాజు ఇంజినీరింగ్ కళాశాల నుండి సంస్థ పరిశోధన యొక్క ప్రాముఖ్యతను పెంచే ప్రయత్నాలకు రీసెర్చ్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. ఆమె కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్నారు.

## డా. కృష్ణకు జాతీయ అవార్డు

2023 సంవత్సరానికి గాను డాక్టర్ కృష్ణ మరో జాతీయ అవార్డును అందుకున్నారు. భారత ప్రభుత్వ గుర్తింపు పొందిన జ్ఞాన్ ఉదయ్ ఫౌండేషన్ ఆయనకు విద్యావేత్త, సైకాలజిస్ట్ & లైఫ్ కోచ్ విభాగంలో ఇండియన్ ఐకాన్ అవార్డును ఇచ్చింది.




## పోలుమహంతి కి వాకర్స్ ఇంటర్నేషనల్ జ్ఞాపిక

ఉత్తరాంధ్రలో గతంలో జిల్లా 102 వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా పనిచేసిన అనుభవంతో నడక ప్రాచుర్యం పెంచినందుకు ఆదిత్య వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారికి 24-12-2023 నాడు రాత్రి విశాఖ ఏయు కాన్వొకేషన్ హాల్లో జరిగిన వాకర్స్ ఇంటర్నేషనల్ సమావేశంలో జ్ఞాపిక నిచ్చి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ శ్రీ ఎ స్పీ రవీంద్ర సత్కరించారు.



## హెడ్ ఆఫ్ ద డిపార్టుమెంట్ గా డా. లీలాకుమారి పదవోన్నతి

కాకినాడ వాస్తవ్యురాలు, జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, కాకినాడ JNTU-K లో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న మన శిష్టకరణ విద్యావేత్త డా. శ్రీమతి లీలాకుమారి గారిని ఈసీఈ విభాగం హెడ్ ఆఫ్ ద డిపార్టుమెంట్ గా నియమించినందుకు అభినందనలు తెలియజేద్దాం. ఈమె శ్రీకాకుళానికి చెందిన ప్రముఖ విద్యావేత్త మరియు విశ్రాంత జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీ బలివాడ మల్లేశ్వరరావు గారి కుమార్తె.



# సంపాదకీయం

## ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు తో...

సమస్త శిష్టకరణ జన బంధువులకు లేఖ హృదయపూర్వక నమస్సుమాంజలి.

ముందుగా అఖిల శిష్టకరణ బంధువుల కు "లేఖ టీం" వారి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు.

డిసెంబర్ అరమాసం కార్తీకం.. మన బంధువుల వనభోజన హడావుడి.. భోజనం కంటే ఈ వంక తో మన వారిని కలవవచ్చు అన్న ఒక ఉత్సహం తో అన్ని పిక్నిక్ లు జయప్రదంగా నిర్వహించబడినాయి. ఈ సంవత్సరం అత్యధికంగా వనభోజనాలు/ పిక్నిక్ జరుపుకోవడం చాలా ముదావాహం. మన కులంలో ఐక్యతకి కలువుగేలుతనానికి అందరు దగ్గర అవ్వాలన్న తపనకి ఇది నిదర్శనం. ఇలాగే ముందు ముందు కూడా మనం ఇంకా ఆత్మీయ సమ్మేళనాలు జరుపుకుంటూ ముందుకు పోదామని ఆశిద్దాం. ఇలాంటి సమ్మేళనాలు తరుచుగా జరుగుతుంటే అది సమాజంలో గుర్తించి మనల్ని సామాజికంగా, రాజకీయంగా ఎదగడానికి ఉపయోగపడతుంది. ఒక గుర్తింపు తీసుకొస్తుంది సమాజంలో. దాదాపు 18 వరకు వనభోజనాలు, పిక్నిక్ లు జరిపించారు. నిరాహకులకు నిజంగా అభినందనలు. కష్టపడి నిధులు సమకూర్చుకుని పిక్నిక్. చేయటం అనేది ఒక మహత్కార్యం. మేము సేకరించిన సమచారం వరకు మేము అన్ని పిక్నిక్ ల సమాచారం వేసాము అనుకుంటున్నాము. ఎవరిదైనా మిస్ అయితే దయచేసి పంపగలరు.

జీవితంలో ఆనందం తో పాటూ, కష్టాలు, అసంతృప్తులు కూడ వుంటాయి. కొన్ని విధివశాత్తు అయితే, కొన్ని తెచ్చి పెట్టుకున్నవి. కానీ కాలం ఎవ్వరికోసం ఆగదు. ఆనంద (సుఖం కాదు), దుఃఖాలను ఇస్తూ, మనకి గుణపాఠాలు చెప్తూ ముందుకు సాగిపోతుంది. వాటికి కారణాలను మనం గుర్తించి, మిగిలిన ఈ జీవితం ఆనందమయం చేసుకుంటూ, మనకి నచ్చిన వ్యాపకంతో గడుపుతూ, తృప్తిని, వెదుక్కుంటూ వెళ్ళడమే జీవిత పరమార్ధం. ఈ సంవత్సరం ఏరకమైన అనారోగ్యాలు మన దరి చేరకుండా మన కుటుంబ సభ్యులు (ప్రజలు కూడా) అందరూ ఎంతో ఆనందంగా, సంతృప్తిగా, ఉండాలని మనసారా ఆ భగవంతుణ్ణి కోరుకుంటూ, ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు. బంధువులు అందరూ, ఆరోగ్యంగా, ఆనందంగా ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతుని నీ కోరుకుంటూ..

ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు.

ఆఖరిగా ఒక విన్నపం. మనవాళ్ళలో మీకు తెలిసిన వారు ఎవరైనా ఏమైనా సాధిస్తే, ఆత్మీయ కలయికలు, రాజకీయాల్లో పాత్ర వహించినా లేదా సేవ చేస్తే మాకు వివరాలు తెలుపగలరు. అది ప్రపంచవ్యాప్తంగా మనవారికి చేరేటట్టు లేఖ చేస్తుంది. కావలసిన ఫోన్ నెంబర్స్, ఈమెయిల్ అడ్రస్ ఈ లేఖ ఆఖరి పేజీలో ఉన్నాయి గమనించగలరు. లేఖ లో మన కుల వార్తలు, ముఖాముఖి, వ్యాసం లు వేయడానికి ఎవరి నుంచి గానీ, ఏటువంటి రుసుము, మొత్తం కానీ, ఏ రూపేణా తీసుకొనబడదు. ఇది అందరూ గ్రహించవలెను. ఇటువంటి ఏమైనా వినబడితే మా దృష్టి కి తీసుకు రాగలరని మా విన్నపం.

**"సర్వ శిష్టకరణ జనబంధు సుఖినోభవంతు"**

*- జన్నుమహంతి వెంకట చంద్రబాబు*
*ప్రధాన సంపాదకులు*

# ముఖాముఖీ

## వ్యాపారం వ్యాపకం సమాంతరంగా



శ్రీ సింగుమహంతి మురళి భగవాన్

| | | |
|---|---|---|
| తండ్రి | : | స్వర్గీయ సింగుమహంతి రమణమూర్తి పట్నాయక్ |
| తల్లి | : | స్వర్గీయ సింగుమహంతి సుందరమ్మ |
| భార్య | : | స్వర్గీయ సింగుమహంతి (జోగిమహంతి) లక్ష్మి, |
| కుమార్తెలు | : | శ్రీమతి లావణ్య, శ్రీమతి నీరజ వాణి |
| కుమారులు | : | బాలాజీ రమేష్, యోగేంద్ర |
| స్వస్థలం | : | విజయనగరం |

హోల్ సేల్, రిటైల్ వ్యాపారాన్ని ఒక వైపు విజయవంతంగా నడపడం, మరో వైపు శిష్టకరణం కమ్యూనిటీకి అలుపెరగని సేవలు అందించడం నిబద్ధతతో కూడిన పనిని మన ఒక శిష్టకరణం తన సత్తాను నిరూపించుకున్నారు. ఆయన వ్యాపార చతురత, శిష్టకరణం కమ్యూనిటీ పట్ల ఆయనకున్న ప్రేమ మన సమాజ నాయకులకు మార్గనిర్దేశం చేయగలిగింది. మా కమ్యూనిటీ సభ్యులందరికీ సుపరిచితమైన బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీ సింగుమహంతి మురళి భగవాన్ గారిని ప్రస్తావిస్తున్నాం. ఆయన జీవిత ప్రయాణం గురించి తెలుసుకుందాం.

***దయచేసి మీ విద్య మరియు వృత్తిని మాతో పంచుకోండి.***

నేను విజయనగరంలోని ఎంఆర్ కాలేజీలో గ్రాడ్యుయేట్ ని. చదువు పూర్తయిన వెంటనే విజయనగరం పట్టణంలో నాకు నచ్చిన టెక్స్టైల్ వ్యాపారం అంటే హోల్సేల్, రిటైల్ వ్యాపారంలోకి ప్రవేశించి అందులో విజయం సాధించాను. నా కొడుకు ఇప్పుడు వ్యాపారం చూసుకుంటున్నాడు.

***మీకు అవార్డులతో అలంకరించిన మైలురాళ్లు ఉన్నాయి. వాటిలో కొన్నింటిని షేర్ చేయండి.***

సీనియర్ సిటిజన్ గా 2015లో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం నాకు లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డును ప్రదానం చేసింది. ప్రస్తుతం విజయనగరం జిల్లా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఉన్నాను. టెక్స్ టైల్ పరిశ్రమకు సంబంధించి ఐఎన్ టియుసీ ఫర్ టెక్స్ టైల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా 15 ఏళ్ల పాటు పనిచేశాను. విజయనగరం జిల్లా పేజ్ బోర్డు సభ్యుడుగా కూడా ఉన్నాను. నా కార్యకలాపాలను చూసి వైఎస్సార్ ప్రభుత్వం నన్ను విజయనగరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సంఘం సభ్యుడిగా నామినేట్ చేసింది.

***మీ పేరు మన సంఘములంతట సుపరిచితం. దయచేసి దాని గురించి పంచుకోండి.***

నా అపార అనుభవం, పరిజ్ఞానంతో మన శిష్టకరణం నాయకులకు మార్గనిర్దేశం చేశాను మరియు మన సమాజ శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను. విజయనగరం జిల్లాలోని 19 మండలాల్లో మండలాల వారీగా శిష్టకరణం సంఘాలను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించాను. 70,80 దశకాల్లో విజయనగరం జిల్లా శిష్టకరణం సంఘం ప్రధాన కార్యదర్శిగా మూడు పర్యాయాలు పనిచేశాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం సంఘం ప్రధాన కార్యదర్శిగా 3 పర్యాయాలు పనిచేశాను. ఒడిశా ఛత్తీస్ గఢ్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల్లో మన కమ్యూనిటీ కార్యక్రమాల్లో పాల్గొన్నాను. మన సంఘం కార్యక్రమాల్లో భాగంగా పేద, నిరుపేద కుటుంబ సభ్యులకు సాయం చేస్తూ, పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ఇచ్చేవాణ్ణి. క్రమం తప్పకుండా కార్తీక వనసమారాధన విహార యాత్రలు, ఫ్యామిలీ గెట్ టుగెదర్స్ నిర్వహించాను. నా కమ్యూనిటీ సేవలలో ప్రచురణలు మరియు వాట్సాప్ గ్రూపులు కూడా ఉన్నాయి.

***మీ జీవితంలో మరచిపోలేని సంఘటనలు చెప్పండి.***

విజయనగరం జిల్లా నుంచి హైదరాబాద్, విజయవాడల్లో జరిగిన మండల కమిషన్ విచారణలకు మన సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం వహించాను. రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ కు 4 సార్లు ప్రాతినిధ్యం వహించాను. ఒకొక్కసారి శ్రీ పుట్టుస్వామి, శ్రీ మురళీధర్, శ్రీ దళ్వ సుబ్రహ్మణ్యం మరియు జస్టిస్ ఈశ్వరయ్య అధ్యక్షతన జరిగాయి.

***మన సమాజానికి ఏదైనా సందేశం.***

మన యువత కొంత సమయాన్ని శిష్టకరణం సంఘాలకు సేవ చేయడంలో చురుకుగా గడపాలి. ఐక్యమత్యంగా ఐకమత్యంతో పనిచేయడానికి ప్రయత్నించండి. నిరుపేదలకు సేవ చేయడానికి ప్రయత్నించండి. ఉచిత వైద్య సదుపాయాలు శిష్టకరణం సభ్యులకు పొందడానికి సహాయపడటానికి ప్రయత్నించండి. దానిపై వచ్చే వడ్డీతో క్రమం తప్పకుండా సేవా కార్యక్రమాలు చేయడానికి సంఘాల కోసం కార్పస్ ఫండ్ ను ఏర్పాటు చేయడానికి ప్రయత్నించండి. కవి గురజాడ గారి ప్రసిద్ధ పద్యం ఎప్పుడూ గుర్తుంచుకోండి... "ఒట్టి మాటలు కట్టి పెట్టవోయ్... గట్టి మేలు తల పెట్టవోయ్".

***శ్రీ భగవాన్ గారు డిజిటల్ లేఖ చదవలేరు కానీ మన కమ్యూనిటీ గృహాలకు చేరుకోవడంలో లేఖ బృందం చేస్తున్న ప్రయత్నాలను అభినందించారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని, మంచి రోజులు రావాలని లేఖ ఆకాంక్షించారు.***

# బహిరంగ వేదిక

## కనక దుర్గ దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ శాండిల్యను కలవడం పూర్వ జన్మ సుకృతము

విజయవాడ ఇంద్రకీలాద్రి కనక దుర్గ అమ్మవారు దుర్గాభవాని దర్శన అనంతరం, తల్లి ఆశీస్సులుతో పాటు, దుర్గాభవాని దేవస్థానం ప్రధాన అర్చకులు, దైవజ్ఞరత్న, జోతిష్య విద్యా భూషణ్, అమెరికా లో షాడోపచార, వైదిక రాజ శ్యామల యాగం నిర్వహించిన ప్రధాన నిర్వాహకులు శ్రీశ్రీశ్రీ శ్రీ బలివాడ శంకర్ శాండిల్య (ప్రధాన పూజారి) గారిని కలవడం, పూర్వ జన్మ సుకృతముగా భావిస్తున్నాను. ముఖ్యంగా శిష్టకరణ సామాజిక వర్గం హితం కోరే సత్ బ్రాహ్మణ స్వరూపులతో ముఖాముఖి మాట్లాడడం ఎంతో ఆనందదాయకం. మమ్మల్ని కలిసిన వెంటనే భావోద్వేగానికి గురై, ఏ ప్రాంతం నుంచి వచ్చారు, ఏమి చేస్తున్నారు అంటూ ఆరా తీశారు. వెంటనే నేను పాదాలకు నమస్కారం చేయగానే, తాకొద్దు అంటూ మందలించారు. అంటే ఎంత నిష్టానిష్ఠులో అర్థం అవుతుంది. వెంటనే దేవాలయంలో ఆత్మ గౌరవ సన్నాహాలు ఏర్పాటు చేశారు.

శాండిల్య గారు, ఆయన ఆత్మ స్థయిర్యాన్ని కళ్ళార చూసాను. ఈయన అనంటే దేవాలయం లో సిబ్బంది కి మొత్తం అపారమైన గౌరవం. ఇంతకన్నా శిష్టకరణాలకి మనధర్మం పై గొప్పతనం ఏమి కావాలి? అమ్మవారి సత్వర దర్శనం చేయించారు.

తల్లి అనుగ్రహం ఎల్లప్పుడు కలగాలని ప్రార్థిస్తూ,

*- బలివాడ హరిబాబు*






శ్రీ కెపి పట్నాయక్ గీచిన నూతన సంవత్సర శుభాకాంక్షల రేఖ చిత్రం

## ఇదే జీవిత సత్యం...

ప్రతీరోజు ఉదయం తెల్లవారు సరికి లేచి నాలుగడుగులు నడక అలవాటు చేసుకుంటే ఈ శరీరానికి ఎంతో తేలిక పరిచి, ఉదయించే లేలేత సూర్య కిరణాలు ఒంటికి తగలడం వలన లోపల ఉన్న రుగ్మతలు తొలగుతాయి. అలాగే ఉదయించే సూర్యుడు, వికసించే పుష్పాలు, పక్షుల కిలకిలలు, ఎదురు పడిన స్నేహితుల చిరునవ్వుతో కూడిన పలకరింపులు, మనసుకు ఎంతో ఆహ్లాదాన్ని, ఆనందాన్ని, కలిగిస్తుంది. అది ఆ రోజంతా ప్రశాంతతనిస్తుంది. దానివల్ల ఆరోగ్యంతో పాటు మంచి ఆలోచనలు కూడా వస్తాయి.

మంచి ఆలోచనలు మనతో మంచి పనులు చేయిస్తాయి. అది మన వ్యక్తిత్వం అభివృద్ధికి దోహద పడుతుంది. మనం చేసే మంచి పనులే సమాజంలో మనకొక గుర్తింపు తెస్తుంది. సముద్రం అందరికీ ఒక్కటే కానీ, ఈత వచ్చిన వారికి ముత్యాలు దొరుకుతాయి. వల వేయడం వచ్చిన వారికి చేపలు దొరుకుతాయి. నిలబడి చూసిన వారికి కాళ్ళు మాత్రమే తడుస్తాయి. జీవితం కూడా అంతే. అందరికీ ఒక్కటే జీవితం. కాకపోతే మన ప్రయత్నబలం ఎంత ఉంటే దాని ఫలితం అంతే ఉంటుంది. కోపం, అసూయలతో తీసుకున్న నిర్ణయాలు ఎప్పటికీ సత్ఫలితాలను ఇవ్వవు. పైగా కొత్త సమస్యలు ఏర్పడుతాయి. కాబట్టి మంచి నిర్ణయాలు మనసు ప్రశాంతంగా ఉన్నప్పుడు మాత్రమే తీసుకోవాలి.

స్నేహం కూడా లక్షలు ఉన్నవారితో కాకుండా మంచి లక్షణాలు ఉన్నవారితో చేయాలి. మంచి మాటలు ఎన్ని చెప్పినా, ఎన్ని చదివినా, వాటిని ఆచరణలో పెట్టినప్పుడు మాత్రమే దాని ప్రయోజనం ఉంటుంది. మంచి అనేది చేసే పనిలో ఉండాలే కాని చెప్పే మాటలు మాత్రమే కాదు. బలం ఉపయోగించి ఎదుటివారి మీద గెలవడం సులభం కానీ గుణం చూపించి ఎదుటివారి మనసు గెలవడం కష్టం. అర్థం చేసుకోకుండా ఎవరినీ దరి చేర్చుకోకూడదు. అలాగే అపార్థం చేసుకొని ఎవరినీ దూరం చేసుకోకూడదు. మన స్థాయిని బట్టి మనల్ని గౌరవించే వారి కంటే మన మనసును బట్టి మనల్ని ప్రేమించే వారే మనకు నిజమైన ఆప్తులు.

ఇదే జీవిత సత్యం.

సర్వే జనా సుఖినోభవంతు.

*- డా.డబ్బీరు.శ్రీకాంత్ (సహజకవి)*

## పీపుల్ ప్లీజర్ కావద్దు

చాలా మంది ప్రతిరోజూ మన జీవితంలోకి తొంగి చూస్తారు, అలాగే మనం కూడా. చాలా మందిని చూస్తుంటాం, కొందరు శక్తిమంతులు, కొందరు ప్రభావితం చేసేవారు, మరి కొందరంటే మనకు చిన్న చూపు.

ప్రస్తుత బిజీ షెడ్యూల్స్ లో మనకు ఎన్నో కట్టుబాట్లు, సామాజిక బాధ్యతలు ఉన్నాయి. మనం వేర్వేరు వ్యక్తులతో వ్యవహరించినప్పుడు, వేర్వేరుగా ప్రవేర్తించే వారము అవుతాము. చాలా సార్లు మనం ప్రస్తుతుంచేది మన నిజస్వరూపం కాదు. నకిలీ చిరునవ్వుతో పని కానిద్దామని చూస్తాము.

ఇదంతా కొంతవరకు పరవాలేదు కానీ, ఈ ప్రక్రియలో మనం "ప్రజల్ని మెప్పించడం" అనే ఆట ఆడటం ప్రారంభించినప్పుడు మన అస్తిత్వాన్ని కోల్పోతాం.

మనం ఎలా ఉంటామనేది చాలా ముఖ్యం. తాత్కాలిక లాభాల కోసం మనల్ని మనం కోల్పోవడం అర్థరహితం. ఇతరులు మన గురించి ఎలా ఆలోచిస్తారో అంచనా వేయలేం. చాలాసార్లు కారణం లేకుండా వారితో మంచిగా, తీపిగా ఉన్నట్లు నటిస్తాం.

నిజాయతీగా, నిబద్ధతతో పని చేస్తున్నంత కాలం ఎదుటి వ్యక్తి నుంచి చప్పట్లు అవసరం లేదు.

దురదృష్టవశాత్తూ, మన దైనందిన జీవితంలో చాలా మంది పీపుల్ ప్లీజర్‌లని కలుస్తుంటాం. వారిలో మీరు కూడా ఒకరైతే, మీరు ఇప్పటికే ఆ ఎలుకల రేసులో ఉన్నారని గుర్తుంచుకోండి.

నిబద్ధత, అంకితభావం, చిత్తశుద్ధి, చిత్తశుద్ధితో తన పని తాను చేసుకుపోయే వ్యక్తికి ప్రపంచం ఎప్పడూ గౌరవిస్తుంది.

ఒక "పీపుల్ ప్లీజర్" కాకుండా, మీ ఆత్మగౌరవం మరియు సమగ్రతను త్యాగం చేయకుండా, మీ వ్యక్తిత్వంతో మీ తలను పైకి ఎత్తండి.

ఈ కొత్త సంవత్సరం మరింత అస్థిలక్షణముతో "ఒరిజినల్ యు"ను తీసుకురావాలని నా అభిలాష. నిజమైన స్ఫూర్తితో పని చేస్తూ ముందుకు సాగండి.

"ఆత్మవిశ్వాసంతో మీలోని ప్రతిభను బయటకు తీసుకురండి"

*- పక్కి ఉదయశ్రీ*

*లా ఆఫీసర్, ఏ.పీ.ఎస్.ఆర్.టీ.సి*

# ఆలంబన క్షేత్రం

## డా. అరికతోట కనక రాజు విరాళాలు – డిసెంబర్ 2023



1) శ్రీకాకుళంలోని ఏ.పి.హెచ్.బి కాలనీలోని విశ్రాంత ఉద్యోగుల సమావేశ మందిరంలో, మానవవత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు శ్రీ ఎన్.రామచంద్రారెడ్డి చేతుల మీదుగా శాంతి రథం ప్రారంభోత్సవం సందర్భంగా, ఆ సంస్థకు డాక్టర్ కనకరాజు, శ్రీమతి ఉమ రూ. 10,000/- విరాళం అందజేశారు. వారు ఇంతకుముందు రెండు ఫ్రీజర్‌లను విరాళంగా ఇచ్చారు, ఇవి పేదలు, ఇతరులకు సహాయంగా మృతదేహాలను రవాణా చేయడానికి ఉపయోగించబడతాయి.




2) శ్రీకాకుళంలోని వొమ్మరవల్లి టీచర్స్ ట్రైనింగ్ సెంటర్లో పెవిలియన్ కు విరాళం ఇవ్వడం జరిగింది. (ఫౌండేషన్ ప్లేట్ లో 11వ పేరు)



3) 3-12-2023 నాడు శ్రీకాకుళంపట్టణంలోని శాంతా అనురాగ నిలయం లోని వాసులకు చలికాలంలో వాడుకోవడానికి వీలుగా రూ. 5000/- విలువచేసే కొత్త దుప్పట్లను నిర్వాహకులైన శ్రీ పోలుమహంతి జగన్మోహనరావు ద్వారా అందించిన మన శిష్టకరణం సేవాతత్పరులు శ్రీ కనకరాజు. వీరు తన తల్లిదండ్రులపేరుమీద ఉన్న ట్రస్టుద్వారా ఈ వితరణ చేయడం జరిగింది. అలా ప్రతిసంవత్సరమూ పేదలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. శ్రీకాకుళంలో, అదే రోజు ఫుట్ పాత్ ల మీద నిద్రపోతున్న పేదలకు కూడా కొత్తదుప్పట్లు పంపిణీచేశారు.

## శ్రీ హెల్ప్ ఆల్ అసోసియేషన్, శిష్టకరణాల సేవా సంఘం అవగాహన కార్యక్రమం

పీ.ఎం.పాలెం శ్రీ హెల్ప్ ఆల్ అసోసియేషన్, శిష్టకరణాల సేవా సంఘం సంయుక్త నిర్వహణ లో వివిధ అంశాల పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ రెండు సంఘాలకు అధ్యక్షులుగా ఉన్న లయన్ శ్రీ డొంకాడ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ అవగాహనా కార్యక్రమం జరిగింది.

1) ఇటీవల దివ్యాంగులకు ప్రధాని మోడీ ఆలోచన మేరకు చేయూత అందించే పథకం పట్ల అవగాహన కల్పించారు. అలాగే

2) ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం లో నిర్దేశించిన క్రీడల్లో ప్రతిభావంతులైన వారు పాల్గొనాలని లయన్ డొంకాడ అనిల్ కుమార్ పిలుపు నిచ్చారు. ఆటల పోటీల్లో పాల్గొనాలనే ఆసక్తి గల వారికి నమోదు ప్రక్రియలో తమ సంఘాల ప్రతినిధులు సహాయకారి గా ఉంటారని తెలిపారు.

3) తమ సంఘాల పరిధి లో మహిళలకు మెహందీ లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కంప్యూటర్ కోర్సు ల్లో కూడా ఉచిత శిక్షణ అందించనున్నట్లు వివరించారు. డిసెంబర్ 4నుండి ఈ శిక్షణా కార్యక్రమాలు ప్రారంభం అవుతాయన్నారు. ఈ కార్యక్రమం లో సంఘం ప్రతినిధులు శ్రీమతి మండవకురిటి లక్ష్మి, శ్రీమతి డొంకాడ వసంత, శ్రీ పొట్నూరు కుశుబు, షేక్ కరంబి, శ్రీమతి గేదాబ గౌరీ, మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్టు సేవలు



శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెలా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమంలో భాగంగా ట్రస్ట్ అధినేత్రి శ్రీమతి కీర్తి పట్నాయక్ ఆమె కుమార్తె అనూష జన్మదిన సందర్భంగా పట్నం నగరంలో పలు కార్యక్రమాలో సేవ నిరతి చాటారు.

1) 28 మంది పేద వృద్ధులకు నెల రోజులు నిత్యావసర వస్తువులు అందజేశారు.

2) బాలబాలికల ఆశ్రమంలో కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిల పంపిణీ.

3) భారత నౌక దళ, డేగా పరిసరాల్లో నాటడాని కి శ్రీమతి అనూష పేరు మీద 300 మొక్కలు, వారి అమ్మగారు శ్యామలాంబ గారు, నాన్నగారు కుప్పిలి త్రినాథరావు పట్నాయక్ గారి పేరు మీద, శ్రీ గండ్రేటి తిరుపతిరావు గారి అమ్మ గారు శ్రీమతి దమయంతి గారి పేరు మీద, మొత్తం 650 మొక్కలు ఐ.ఎన్.ఎస్ డేగా వారికి అందించడం జరిగింది.

4) ఐ.ఎన్.ఎస్ రాణా చీఫ్ మనీష్ త్రిపాఠి గారి అభ్యర్ధన మేరకు వారు* నిర్వహించనున్న ప్లాంటేషన్ డ్రైవ్ కు, వారి కమాండర్ శ్రీనివాస్ పృథ్వీ ఆధ్వర్యంలో శ్రీదేవి విజ్ఞాన సంస్థ తరుపున ఇవ్వడం జరిగింది.

5) శ్రీ డొంకాడ అనంత ప్రసాద్, శ్రీమతి మాధురి గారి మనుమరాలు, మరియు లక్ష్మీ సౌభాగ్యవతి ప్రతాపరావు అనూష, చిరంజీవి భావన్ ల కనిష్ఠ పుత్రిక చిరంజీవి నివిక ప్రథమ జన్మదిన మహోత్సవం (21 డిసెంబరు 2023) సందర్భంగా విశాఖపట్నంలో గల రైల్వే స్టేషన్ పరిధిలో 25 మంది నిరాశ్రయులకు రగ్గుల పంపిణీ శ్రీ డొంకాడ అనంత ప్రసాద్ గారి చేతుల మీదుగా చేయడం జరిగింది.

# ఆలంబన క్షేత్రం

## 'మనవాళ్ళకు మనసాయం' గ్రూప్ సభ్యుల సహాయం

పార్వతీపురం మన్యం జిల్లా బాలగుడబ గ్రామంలో ఆకస్మికంగా మరణించిన డొంకాడ విజయ్ కుమార్ కుటుంబానికి పార్వతీపురం శిష్టకరణ సంఘానికి అనుబంధంగా వున్న 'మనవాళ్ళకు మనసాయం' గ్రూప్ సభ్యులు రూ. 10,000/-, బాలగుడబలోని వారి ఇంటికి వెళ్ళి అందజేసారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం శిష్టకరణ సంఘం అధ్యక్షులు బెహరా గుంపస్వామి, కార్యదర్శి డొంకాడ లక్ష్మణరావు, 'మనవాళ్ళకు మన సాయం' గ్రూపు అడ్మిన్ పక్కి రవీంద్రనాథ్ పాల్గొన్నారు.



## నిరుపేదలకు అండగా "మేమున్నాం సేవా సంస్థ"

పెడన పట్టణం స్థానిక రామలక్ష్మి వీవర్స్ కాలనీ, చేనేత కార్మికులు చేదుల్ల మల్లయ్య (65) అనారోగ్యం రీత్యా శివైక్యం చేరారని, కడు పేదరికంతో బాధపడుతున్నారు అని స్థానికులు తెలపగా, వారికి మేమున్నాం సేవా సంస్థ ఫౌండర్ అండ్ ఛైర్మన్ శ్రీ శ్రీనివాస్ వీణం వారి ఆధ్వర్యంలో సంస్థ తరపున 3000/- లు నగదు అంత్య క్రియలు కొరకు అందచేసారు. తెలపగానే వెంటనే స్పందించి సహకారం అందించిన "మేమున్నాం సేవా సంస్థ" ను స్థానికులు కొనియాడారు.



## మినీ ఈవెంట్ 1: శిష్ట హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ



ఈ నెల 15 శ్రీ పట్నాయకుని శ్రీనివాస రావు, శ్రీమతి కృష్ణవేణి దంపతులు (పెద గంట్యాడ, గాజువాక, విశాఖపట్నం) కుమార్తె ఇంటర్ 2 వ సంవత్సరం, NRI కాలేజ్, ఓల్డ్ గాజువాక కాలేజ్ ఫీజ్ కట్టలేని పరిస్థితులో ఉండుట వలన, ఆమె కాలేజ్ కి వెళ్లలేని పరిస్థితి వల్ల మన శిష్ట హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ గ్రూప్ నీ ఆశ్రయించగా, ఆమె చదువు ఆగిపోకుండా కొనసాగించే నిమిత్తం, అత్యవసరం కాబట్టి, గ్రూప్ లో పెట్టకుండా కొద్ది మంది బంధువులుకు ఈ విషయం తెలియ చేయగా, వారు స్పందించి చేసిన సహాయం ₹17,000/- ను వారికి 20-12-2023 నాడు చెక్కును కాలేజ్ వారి పేరు మీదుగ శ్రీ డొంకాడ అనంత ప్రసాద్, శ్రీమతి కీర్తి పట్నాయిక్, శ్రీ పక్కి ఉమామహేశ్వరరావు, శ్రీ బాసురి శ్రీనివాసరావు, చేతుల మీదుగా అందచేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి చేయూత నిచ్చిన దాతల వివరాలు:

1. శ్రీ డొంకాడ అవినాష్, శ్రీమతి వినీల దంపతులు( శ్రీ అనంత ప్రసాద్ కొడుకు, కోడలు) ₹ 3,267/-
2. శ్రీ కరకవలస సురేష్ ₹3,000/-
3. శ్రీమతి కుప్పిలి భారతి, శ్రీ విజయచంద్ర ₹3,000/-
4. శ్రీ గండ్రేటి సతీష్ కుమార్ ₹2,000/-
5. శ్రీ పక్కి డిల్లీ శంకర్ పట్నాయక్ ₹ 2,000/-
6. శ్రీ కుప్పిలి జగదీశ్వర రావు ₹1,000/-
7. శ్రీ BPCK మోహన్ రాజు ₹1,000/-
8. శ్రీమతి బలివాడ లక్ష్మీ ₹ 5,00/-
9. శ్రీమతి బెహరా శ్రీలత ₹ 400/-
10. శ్రీ పక్కి ఉమామహేశ్వర రావు ₹ 333/-
11. శ్రీ బలివాడ రాజా రమేష్ 500/-

## శిష్టకరణం లిఫ్టింగ్ హ్యాండ్ 9 వ ఈవెంట్ జయప్రదం

రాజాం పట్టణంలో శ్రీమతి బగ్గాం అనూష, శ్రీ కరుణాకర్ చేత వారి ఇంటి వద్ద కిరాణా షాపు ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రూప్ అడ్మిన్ అయిన శ్రీ త్యాడ ప్రసాద్, మరియు సభ్యులు సర్వశ్రీ పి.వి.ఆర్ మూర్తి, బగ్గాం జోగారావు, జి.వి.ఆర్ మూర్తి, వాండ్రంగి తిరుమల రావు, మరియు రాజాం వాస్తవ్యులు శ్రీ అనంత పట్నాయకుని శ్రీనివాసరావు సమక్షంలో ప్రారంభించడం జరిగింది. ఈ షాపు ప్రారంభించిన తర్వాత, గ్రూప్ సభ్యులు ఈ షాపులో మొదటగా వస్తువులు కొనుగోలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతం జరగడానికి ఆర్థికంగా సహకరించిన గ్రూప్ సభ్యులు, విచ్చేసిన వారికి ధన్యవాదాలు. 35 మంది కలిపి సహకరించిన అమౌంటు రూ. 30,000/- కలెక్ట్ అయింది. అందులో రూ. 15,300/- కిరాణా సామాన్లు కొనడం జరిగింది. మిగతా రూ. 14,700/- శ్రీమత్ అనూష, శ్రీ కరుణాకర్ కి అందించడం జరిగింది. ఇంతటితో ఈ 9వ ఈవెంట్ ముగించడం జరిగింది. ఇట్లు అడ్మిన్స్.



## 22 వ హెల్పింగ్ హాండ్స్ ఈవెంట్ ముగింపు

హెల్పింగ్ హ్యాండ్స్ టీం సభ్యులు శ్రీ బెహరా మోహన్ రాజు (శ్రీకాకుళం నుండి), శ్రీ వి.టి.వి. పట్నాయక్ (మురళీ నగర్ నుండి), పక్కి కేశవరాం పట్నాయిక్ (గోపాలపట్నం నుండి) సమక్షంలో, తేది. 08.12.2028 న విశాఖపట్నం తెన్నేటినగర్ లో నివాసముంటున్న శ్రీ కుప్పిలి చలపతిరావుకి నిర్వహులు రూ. 66,500/- అందజేశారు, 103 మంది గ్రూప్ సభ్యులు అందించిన ఈ సహాయానికి సమన్వయకర్తలు డొంకాడ అనంతప్రసాద్, పక్కు ఉమా మహేశ్వర రావు కృతజ్ఞతలు తెలియజేసారు.



# ఆలంబన క్షేత్రం

## ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా దుప్పట్లు చీరలు పంపిణీ

విశాఖ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు శ్రీమతి డబ్బీరు ప్రశాంతి ఆధ్వర్యంలో స్థానిక జీవీఎంసీ రెండో వార్డ్ గ్రంథాలయం వీధిలో జగనన్న పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించి అనంతరం వృద్ధులకు దుప్పట్లు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు.





## పుణ్య తిథి సందర్భంగా అన్నదానం

శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయంలో కొలువైన సద్గురు సాయినాధుని సన్నిధిలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా గొల్లపాలెం గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ రాజేటి రామారావు (రిటైర్డ్ గ్రామ పరిపాలన అధికారి) గారి పుణ్యతిధి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడినది. వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు సదా సద్గురు శిరిడి సాయినాధుల వారి దివ్య ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాం.




**Free Medicines**

**by courier for 100 days**

**SOLEN**
**PHARMACEUTICALS**

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- Medicines are WHO-GMP Certified.
- Take your Doctor's approval.
- For Sistakaranam Families.
- Your details will be kept confidential.

**CONTACT: 8074800939**


## డా. శ్రీకాంత్ కు మానవతా సాంఘిక స్వచ్ఛంద సేవా సంస్థల సన్మానం



"మానవతా సాంఘిక స్వచ్ఛంద సేవా సంస్థలు" వారు డా. శ్రీ డబ్బీరు శ్రీకాంత్, విశాఖపట్నం సేవలను గుర్తించి, గాజువాకలో గల శ్రీ సీతారామ రాజు ఫంక్షన్ హాల్ లో జరిగిన సభలో పలువురు నాయకులు, పెద్దల సమక్షంలో, ఆ సంస్థ అధినేత, వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ రామచంద్రారెడ్డి చేతుల మీదుగా శ్రీ శ్రీకాంత్ కు దుశ్శాలువతో సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు. ఈ సంస్థ భారత దేశం లో సుమారు 150 శాఖలు ఉన్నాయి. పది మంది సేవా తత్పరులైన ప్రముఖులను గుర్తించి వారికి సన్మానించారు. ఈ విషయమై గాజువాక శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బాలివాడ.సత్యారావు ధన్యవాదములు తెలియ చేశారు.

## శిష్ట హెల్పింగ్ హాండ్స్ 23 వ సేవా కార్యక్రమం

శ్రీమతి పక్కి దేవి రిఫరెన్స్ తో, విజయనగరం జిల్లా, గుర్ల మండలం, కెళ్ళ గ్రామ వాస్తవ్యులు, శ్రీ ఇప్పలవలస సన్యాసి రావు కు కాలు విరగడం వల్ల అనారోగ్యం తో ప్రస్తుత ఉపాధి కోల్పోయి, ఉపాధి దొరికినా, చెయ్యలేని స్థితిలో వుండడం వల్ల, జీవన విధానం కష్టం గా ఉందని మన శిష్ట హెల్పింగ్ హేండ్స్ సొసైటీ సంస్థ ను ఆశ్రయించారు. ఈ విషయమై శిష్ట హెల్పింగ్ హాండ్స్ టీమ్ సభ్యులు శ్రీమతి బలివాడ లక్ష్మీ స్వయం గా వారి ఇంటికి వెళ్లి, వారి స్థితి గతులు తెలుసుకొని వీరికి సహాయం అవసరమని నిర్ధారించారు. అయితే వీరి భార్య శ్రీమతి ఇప్పలవలస ఉమా కి టైలరింగ్ చెయ్యడంలో మంచి నైపుణ్యత ఉండడం, వారి ఉపాధి కొరకు కుట్టుమిషన్ ని, వారి జీవన విధానం మెరుగు కొరకు ధన సహాయం అందించినట్లయితే వీరి జీవన విధానం మెరుగు పరిచే వాళ్ళం అవుతాం. ప్రతి బంధువు ఈ సహాయ కార్యక్రమం లో భాగస్వామ్యం అవుతారని ఆశిస్తున్నాము. సహాయం చేసే వారు మన సంస్థ కు కేటాయించిన, శిష్ట హెల్పింగ్ హాండ్స్ సొసైటీ మొబైల్ నెంబరు 90630 29716 కు ఫోన్ పే ద్వారా విరాళం అందచేయవచ్చు. - అడ్మిన్స్

# సౌభ్రాతృత్వ పుట – తెలంగాణ

## తెలంగాణ శిష్టకరణం అసోసియేషన్ వనభజనాలు విజయవంతం

తెలంగాణ రాష్ట్ర శిష్టకరణం అసోసియేషన్ రిజిస్టర్డ్ నెం. 214/2015 (గతంలో ఆంధ్రప్రదేశ్ శిష్టకరణం అసోసియేషన్, రిజిస్టర్డ్ నెం. 88/1965) వన భోజనాలు, కార్తీక సమారాధన అత్యంత వైభవంగా హైదరాబాదు నారాయణగూడ మెల్కోటే పార్కులో 03.12.2023 నాడు జరిగింది.

శ్రీ లుంబురు ప్రసాద్ రావు, శ్రీ త్రినాధ స్వామి అధ్యక్షతన అశేష బంధువుల సమక్షంలో, బంధువులు సుదూర ప్రాంతాలయిన విశాఖపట్నం విజయవాడ, రాజమండ్రి, శ్రీకాకుళం, విజయనగరం, భువనేశ్వర్, బెంగళూరు, చత్తీస్గఢ్ ల నుండి కూడా వచ్చి విజయవంతం చేశారు. ఈ వన భోజనాలు గత 40 సంవత్సరాల పైబడి నుండి శిష్టకరణం అతిరథ మహారథుల నాయకత్వంలో హైదరాబాదు లో జరుగుచున్నవి (కరోనా కాలం మినహా). కరోనా వల్ల మూడు సంవత్సరాల తర్వాత జరిగిన ప్రోగ్రాం కావడంతో అత్యంత అశేష స్పందన లభించింది.

ఒకపక్క రిజిస్ట్రేషన్ తో, అధ్యక్షులు కార్యదర్శి తొలి పలుకులతో మొదలైన కార్యక్రమం, బాల బాలికల నృత్యం, చిత్రలేఖన పోటీ తరువాత, విచ్చేసిన బంధువులు ప్రతి ఒక్కరి పరిచయ కార్యక్రమం, వారి కుటుంబ విషయాలు ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమం ఆసాంతం ఆస్వాదించారు. శ్రీ మహేష్, శ్రీ శ్రీకాంత్, శ్రీ ప్రేమ్ చంద్, శ్రీ రమణ మూర్తి, శ్రీ ఆనంద రావు గార్ల ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్, సబ్ స్క్రిప్షన్ లు, భోజన ఏర్పాట్లు మొదలైనవి, విజయవంతంగా జరిగినవి. శ్రీ అరసాడ చక్రధర్ యాంకరింగ్ తో బంధువుల పరిచయ కార్యక్రమం ను మరింత రక్తి కట్టించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ త్రినాధస్వామి వారి ప్రసంగంలో BC సాధన కోసం ఆరోజుల్లో ఏరకంగా ఎంత బిజీగా తిరిగామో వివరించారు. అదేవిధంగా వివాహ పరిచయ వేదిక బుక్లెట్ 1998లోనే, అప్పట్లో మాన్యువల్ టైపురైటర్ మీద ముద్రించేవారమనీ, అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఒక జాబితా పంపిణి చేస్తున్నామని వివరించారు.

శ్రీ చక్రపాణి మరియు శ్రీమతి విష్ణు ప్రియ గార్ల ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీ మరియు మిగతా ఆటలు, పోటీలు చాలా బాగా జరిగినవి. మధ్యాహ్నం రుచికరమైన భోజనానంతరం నృత్య, చిత్రలేఖనంలో పాల్గొన్న బాల బాలికలకు ప్రశంసా పత్రంతో పాటు, బహుమతులు అందజేశారు. వివాహ పరిచయ వేదిక లో 30వ వధూవరుల వివరాలు పొందుపరిచిన పుస్తక పంపిణీ జరిగింది.

ఈ కార్యక్రమంలో 'లేఖ' సభ్యులు శ్రీ నరహరినాథ్ శేఖరమంత్రి, శ్రీ జె.వి.చంద్రబాబు, శ్రీ రవి కరకవలస పాల్గొన్నారు.









## అంగరంగ వైభవ గా "స్వా" వనభోజనం కార్యక్రమం

ఈ పిక్నిక్ అకేషన్‌ను గ్రాండ్ సక్సెస్ చేసిన అందరికీ బిగ్ థాంక్స్. హైదరాబాద్ జంట నగరాలు, ఆంధ్రప్రదేశ్ మరియు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన బంధువులు, తమ కొత్త సంబంధాలు, బంధాలు నెలకొల్పారు.

ముందుగా దిగంగతులైన AISKA నాయకుడు (కోశాధికారి) దివంగత కే.శే. గుమ్మా ఉమాశంకర్ పట్నాయక్‌కు సంతాపాన్ని తెలియచేశారు. వేదిక మీద కమ్యూనిటీ నాయకులు, అతిథి వక్తల సందేశాలు టీయపర్చారు.

అతిథుల కు అనేక రకములైన స్టాల్స్ మరియు ఇతర ఏర్పాట్లతో రంజింప చేశారు.

1) మ్యారేజ్ బ్యూరో, శ్రీ పార్థసారథి గారి ఆధ్వర్యంలో, తమ పిల్లల వివరాలను అందించి, వేదిక మీద కూడా తెలియపరిచారు.
2) యువత కోసం జాబ్ మేళా శ్రీ నరహరి శేఖర్ మంత్రి, శ్రీ పట్నాయకుని గౌరీ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగినది. కొందరు శిష్టకరణ యువతకు ఉద్యోగ ప్రతిపాదన లేఖలు అక్కడికక్కడే.
3) మహిళా సాధికారత కోసం ALEAP వ్యవస్థాపకత.
4) హెల్త్ క్యాంప్ - జనరల్ డయాగ్నోస్టిక్స్, ENT, కార్డియాలజీ, ఆప్తాల్మాలజీ, స్కిన్ , డెంటల్ వంటి అనేక స్టాల్స్ ఏర్పాటు చేయబడ్డాయి.
5) రియల్ ఎస్టేట్ కంపెనీలు - హైదరాబాద్ చుట్టుపక్కల ఇళ్ల స్థలాలు, ఫ్లాట్లు
6) ఎలక్ట్రానిక్స్ స్టాల్: తుషార్ పెరిఫెరల్స్, గాడ్జెట్స్ మొదలైనవి.
7) ఆర్గానిక్ ఫుడ్ స్టాల్ - చిరుధాన్యాలు, అప్పడాలు, అనేక ఇతర వస్తువులు.
8) అందరూ రుచికరమైన భోజనం ఆస్వాదించారు - అల్పాహారం & టీ, వనభోజనం, సాయంత్రం టీ స్నాక్స్.
9) ఆటలు మరియు వినోదం పిల్లల కు, కూచిపూడి డాన్స్ లు.
10) అతిథులు కు ఘనంగా సన్మానాలు.
11) అవసరం ఉన్నవారికి కుల ధృవీకరణ పత్రాల జారీ.

ఆప్యాయతతో కూడిన జోష్, కమ్యూనిటీ అనుబంధ భావాలు, రోజంతా ఉత్సాహభరిత కార్యకలాపాలతో ఈ మహా సమావేశం హద్దులు దాటి ఆనందాన్ని నింపాయి. ఇంతకంటే ఏమి కావాలి? ఈ కార్యక్రమమని ఇంత విజయవంతం చేసిన శ్రీ D. V. కృష్ణారావు, మొత్తం "స్వా' బృందం, మరియు మద్దతుదారులకు పేరు పేరున కృతజ్ఞతలు.

*- జారీ చేసినవారు డబ్బిరు V. R. మూర్తి (శరత్‌కవి)*

*మాజీ డైరెక్టర్ & సీనియర్ సైంటిస్ట్, వైస్ ప్రెసిడెంట్, SWA & AISKA*












## తెలంగాణ

# సోండి పిక్నిక్‌లో స్నేహపూర్వక హాజరు

ఓబీసీ సాధనలో సమిష్టిగా సాగుతున్న సొండి కులస్తుల కార్తీక వనభోజనాలకు స్వా తరుపున శ్రీ నరేష్ దశ మంత్రి, మంత్రి నరసింహారావు హాజరయ్యి సన్మానం అందుకున్నారు. హెచ్.ఎం.టి ఆఫీసర్స్ క్లబ్. షాపూర్ లో జరిగిన ఈ వనభోజనం లకు శ్రీ బంగారు లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.



# షాద్ నగర్ లో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పూజలు

రంగా రెడ్డి జిల్లా షాద్నగర్ మండలం లోని సోమవారం నాడు ఉదయం అయ్యప్ప స్వామి పూజలు జరిగాయి. ఈ కార్యక్రమం మల్లేష్, ప్రతాపరెడ్డి స్వామి ఆదర్వములో జరిగింది. ఈ కార్యక్రమం కొండుమహంతి శ్రీనివాస్, సూర్యలక్ష్మి పట్నాయక్ దంపతులు ఏర్పాటు చేశారు. ఈ పూజలులో వీరస్వామి ప్రశాంత్, సుదర్శన్ స్వామి లు. మూర్తి రూప దంపతులు, శారదా మూర్తి పట్నాయక్ దంపతులు, జాహ్నవి పట్నాయక్, శివకుమార్ పట్నాయక్, దుర్గాదేవి పట్నాయక్ తదితరులు పాలొన్నారు.



## ఏ.ఐ.ఎస్.కే.ఏ.

# కాయస్థ మహాసభ సందర్భముగా శ్రీ చిత్రగుప్త సర్కిల్ ఆవిష్కరణ

ఇండోర్ లో కాయస్థ మహాసభ (3 రోజులు) కు ముఖ్య అతిథిగా హాజరైన ఆల్ ఇండియా శిష్ట కరణం అద్యక్షులు శ్రీ కృష్ణా రావు శిష్ట కరణం మరియు ఆల్ ఇంటర్నేషనల్ కాయస్థ అద్యక్షులు శ్రీ ఆర్.కె. సిన్హా గారి చేతులు మీదగా ఇండోర్ లో శ్రీ చిత్రగుప్త సర్కిల్ ఆవిష్కరణ, మధ్యప్రదేశ్ కాయస్థ అద్యక్షులు శ్రీ రతనేష్ శ్రీవాస్తవ మరియు ఆల్ ఇండియా కాయస్థ కార్య నిర్వాహక అద్యక్షులు శ్రీ ఉదయ్ సహాయా ఇండోర్ కాయస్థ అద్యక్షులు ఇతర రాష్ట్ర కాయస్థ నాయికులు సమక్షం లో జరిగినది.





# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## రాజకీయ సేవలో శిష్టకరణములు

1) 1.12.23 భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు గౌరశ్రీ అవంతి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు, 5వవార్డు, ఆర్.జి.కె., మారికవలస కాలనీలో పెన్షన్ పంపిణీ చేస్తున్న శ్రీ కల్లేపల్లి శంకర్రావు.



2) రాష్ట్ర కన్వీనర్, శిష్టకరణ సాధికార సమితి (తెదేపా) కన్వీనర్ శ్రీ అక్కు మహంతి రాజా గారు మరియు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం శిష్టకరణ సాధికార సమితి కన్వీనర్ శ్రీ జక్కువ వి గోపీనాథ రావు పట్నాయక్ వీరి సారథ్యం లో అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం సంబంధించి, అనకాపల్లి పట్టణంలో ఉన్న మన శిష్టకరణం కుటుంబ సభ్యులు ఇంటింటికి తెలుగుదేశం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ జిల్లా శిష్ట కరణ సాధికార సమితి కన్వీనర్ శ్రీ బలివాడ సత్యారావు, మనాపురం భాస్కర రావు, శ్రీ పి. శ్రీనివాసరావు, తెలుగుదేశం సభ్యులు పాల్గొన్నారు.

3) తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ శేఖర మంత్రి బాబు.



4) యువగళం లో శ్రీ లోకేష్ తో శ్రీ తిలక్ పట్నాయక్.



5) 23-12-2023 తేదీనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి గారి ఆదేశాల మేరకు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ గారు ఓబీసీ మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి విశాఖపట్నానికి చెందిన మన శిష్టకరణం సీనియర్ నాయకురాలు, మాజీ సెన్సార్ బోర్డు సభ్యురాలు అయిన శ్రీమతి కూరాడ పావని గారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓబిసి మోర్చా స్పెషల్ ఇన్వైటీ ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించారు. ఆమెకు అభినందనలు.


భారతీయ జనతా పార్టీ

6) శక్తి కేంద్ర ప్రముఖులు మరియు పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశం లో శ్రీమతి కురాడ పావని




## పాలకొలను వార్తా పత్రిక 20వ వార్షికోత్సవం

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు కి చెందిన మానాపురం సత్యనారాయణ సంపాదకత్వం లో వెలువడుతున్న పాలకొలను వార్తా పత్రిక 20వ వార్షికోత్సవం నవంబర్ 19వ తేదిన అత్యంత వైభవంగా జరిగింది. ప్రత్యేక సంచిక ను పాలకొల్లు ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆవిష్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు మేకా శేషుబాబు,పాలకొల్లు వైఎస్సార్ సిపి ఇన్ ఛార్జ్ గుడాల గోపి,మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ యడ్ల తాతాజీ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ పోలాకి అప్పారావు, అమ్మాజీల కు ఆత్మీయ సత్కారం

శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం అడ్డాపు సీల కు అతి సమీపంలో సీతారాంపురం తోటలో జరిగిన ఆరు మండలాల శిష్ఠ కరణ బంధువుల ఆత్మీయ కలయికలో విజయనగరం జిల్లా మాజీ అధ్యక్షులు పోలాకి అప్పారావు, అమ్మాజీ దంపతుల కు సన్మానించిన నిర్వహణ కర్త శ్రీ బెలగాం జై బాబు గారు, సంధానకర్త రవీంద్ర మాస్టర్ గారు, స్థానిక అధ్యక్ష కార్య దర్శి కార్యవర్గ సభ్యు లు.



## ఒడిశ్శా ప్రభుత్వ అధికారి గా ఉన్న గౌరీ శంకర్ పట్నాయక్ ని సత్కరించిన రాజాం సంఘం

24-12-2023 ఆదివారం నాడు రాజాం శిష్ఠకరణ సంఘ అతిధి గౌరవ శ్రీ ఆగూరి గౌరీ శంకర్ పట్నాయక్ గారు (డ్.ఈ. టెలికాం, ఒడిస్సా రాష్ట్ర ఇన్స్పెక్షన్ అధికారి) ని రాజాం లో ఘనంగా సత్కరించారు.



ఒడిశా రాష్ట్ర బి.ఎస్.ఎన్.ఎల్ శాఖ ఇన్స్పెక్షన్ అధికారిగా పదోన్నతి పొందిన సందర్భంగా విజయనగరం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీ వి శశి భూషణ్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ శాశ్వత కన్వీనర్ శ్రీ పక్కి అప్పలదాస్, రాజాం సంఘ అధ్యక్షులు శ్రీ పక్కి వాసు, ఉపాధ్యక్షులు శ్రీ కల్లేపల్లి శ్రీనివాస్ గారు, శ్రీ ఉరిటి జగదీష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు వప్పంగి నాగేంద్ర, పి.ఆర్.ఓ ఎ.పి శ్రీను, సంఘ నాయకులు శ్రీ ఉరిటి జగదీశ్, శ్రీ ఆమెటి శ్రీరాములు, శ్రీ దుర్గా ప్రసాద్, శ్రీ కొండంపేట శంకర రావు, శ్రీ ఉద్ధవోలు శాస్త్రి, శ్రీ బాసూరు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఆగూరు గౌరీ శంకర్ పట్నాయక్ తన ఉద్యోగ రీత్యా కులానికి వన్నె తెచ్చిన వారయ్యారని సభికులు కొనియాడారు. భవిషత్ లో గౌరి శంకర్ కుల అభివృద్ధికి, తన వ్యక్తి గత అభివృద్ధికి ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నా రాజాం సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు.

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## రాజమండ్రి సంఘం కార్యవర్గం ఎన్నిక మరియు పిక్నిక్




ది 03-12-2023 తేదీన రాజమండ్రి శిష్టకరణ సేవాసమితి అధ్యక్షులు శ్రీ శేఖర్ మహంతి శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో గొప్ప కార్తీక సమారాధన మరియు సర్వసభ్య సమావేశము నిర్వహించబడినది. సభ్యుల అభిప్రాయము ప్రకారము నూతన కార్యవర్గమును ఎన్నుకొనుట జరిగినది. అధ్యక్షులుగా శ్రీ శేఖర్ మహంతి శ్రీనివాసరావు, కార్యదర్శిగా శ్రీమతి డబ్బేరు విజయ దివాకర్, కోశాధికారిగా శ్రీ పట్నాయకుని దుర్గా ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నుకొనుట జరిగినది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారు మరియు విశాఖ ప్రముఖులు శ్రీ గజపతిరావుగారు హాజరయారు. అధ్యక్షులవారు మాటాడుతూ శిష్టకరణ ఓబిసి సాధన చివరి దశకు వచ్చిందని, అన్ని సిఫార్సులతో యన్.సి.బి.సి కేంద్రానికి పంపినదని తెలిపారు. దీని విషయంగా సహాయ సహకారాలందించిన గౌరవ రాజ్యసభ సభ్యులు శ్రీ జి.వి.యల్ నరసింహారావుగారికి ధన్యవాదాలు తెలిపారు. విశాఖపట్నం జిల్లా శిష్టకరణం సంఘం గౌరవాధ్యక్షులు శ్రీ పి.వి.టి రమణారావుగారిని సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రఘుపాత్రుని సాయిబాబా, శ్రీ బొమ్మూరు శ్రీను, శ్రీమతి మోటూరు శారద, శ్రీ అక్కుమహంతి రాజా, శ్రీ బి.యస్.కె పట్నాయక్ మరియు కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు. సుమారు 250 మందికి పైగా హాజరయిన ఈ పిక్నిక్ ఆద్యంతం ఆనందోత్సాహాలతో జరిగింది.

## గాజువాక సంఘం కార్తీక వన సమారాధన

గాజువాక శిష్టికరణ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శ్రీ కె. గౌరీ ప్రసాదరావు ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఏరియాలో గల పాత కనితి శివాలయములో జరిగిన వనసమారాధనలో సుమారుగా 1500 మంది కుటుంబ సభ్యులుతో ఘనంగా జరిగింది. దీనిలోభాగంగా మెడికల్ క్యాంపునకు వచ్చిన సామాజిక ప్రజా వైద్యులు - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు, శ్రావణి, మరియు సనత్కుమార్ ఆక్యూ పంచరు వైద్యాన్ని, అక్కడికి వచ్చిన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు.

పెద్దలు పిల్లలు చాలా సంతోషంగా ఆటలలో, క్విజ్ ప్రోగ్రాంలలో పాల్గొని చాలా సరదాగా గడిపి, మేజిక్ సాగర్ గారి మేజిక్ ప్రోగ్రాము చూసి, చక్కని విందు భోజనం చేసి, వచ్చిన ప్రతిఒక్కరి ప్రశంసలతో ముగిసింది. ముఖ్య అతిధిలకు సన్మాన సత్కారములతో గౌరవించిన సందర్భంలో వారు సంతోషంతో కమిటీకి అభినందనలు తెలియ చేశారు.

ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని చక్కగా చేసుకున్న, మా గాజువాక శిష్టకరణ సంఘ వనసమారాదనకు విచ్చేసిన, ప్రతి ఒక్కకుటుంబానికి పేరు, పేరు న కృతజ్ఞతలును సంఘ అధ్యక్షులు శ్రీ బలివాడ సత్యారావు, సంఘ కార్యదర్శి శ్రీ బాసంగి తిరుపతిరావు మరియు సంపూర్ణ కార్యవర్గం కృతజ్ఞతలు తెలయచేసుకున్నారు.






## గంట్యాడ సంఘం పిక్నిక్

2023, డిసెంబరు-10న, గంట్యాడ మండలంలో, శ్రీ డి.నాగరాజు ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన జరిగింది. సుమారు 200 మంది బంధువులు పాల్గొని ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదించారు

ఈ కార్యక్రమంలోనే జాతీయ, రాష్ట్ర, జిల్లా సభ్యులకు ఒకే వేదికపై సన్మానం చేయటం మరో గొప్ప విశేషం. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని బంధుజనులు తక్కువగా హాజరైనా విజయొాకృతం చేసిన ప్రతి ఒక్కరికి ఆలిండియా శిష్టకరణం సఘం అభినందనలు తెలియపరుస్తుంది.

ఈ కార్యక్రమంలో శ్రీ ఎంపీ గౌరీశ్వరరావు, శ్రీ రేగ సురేష్, శ్రీ బి సుధాకర్, శ్రీ బి నాగభూషణరావు, శ్రీ బాల భాస్కర్, శ్రీ సంజీవరావు, శ్రీ విశ్వేశ్వరరావు, శ్రీ త్రినాథ ప్రసాద్, జోగారావు, శ్రీ రమేష్, శ్రీ రమణ మూర్తి, శ్రీ పరమేశ్వరరావు, శ్రీ వెంకటేష్ ప్రభృతులు పాల్గొన్నారు.



## చంద్రానగర్ సంఘం పిక్నిక్

విశాఖపట్నం,గోపాలపట్నం 89వవార్డు చంద్రానగర్ శిష్టకరణసంఘం వారు వారి కుటుంబాలతో పిక్నిక్ ని ఘనంగా జరుపుకున్నారు.వీరికి అభినందనలు.

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

## విజయనగరం సంఘం పిక్నిక్



విజయనగరం జిల్లా శిష్టకరణాల సంఘం ఆధ్వర్యంలో నగర శివారులోనే నరిపల్లి రోడ్డులో 03-12 -2023 న శిష్టకరణ వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు మూడువేల మంది శిష్టకరణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సాంస్కృతిక సంగీత కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన శ్రీ పి శ్రీనివాస్, ఏ రమేష్ లతోపాటు సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు సర్వ శ్రీ ఎం.పీ.జి.ఎస్ ఈశ్వరరావు, రేగ సురేష్, బలివాడ వెంకటరమణరావు మరియు శ్రీ త్యాడ ప్రసాద్ తెలిపారు.

## చీపురుపల్లి సంఘం కార్తీక సమారాధన




చీపురుపల్లి మండల శిష్టకరణ సంఘం వారి కార్తీక భోజన సమారాధన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు శ్రీ రేగులవలస ఆనంద పట్నాయిక్, అధ్యక్షులు శ్రీ ఎంపీ గౌరీశ్వరారావు మాట్లాడుతూ అందరూ ఐక్యమత్యం పాటిస్తూ రాబోయే రోజుల్లో ఒకరికొకరు సహకరించుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన ఆటల పోటీలు, డాన్స్ ప్రోగ్రాంలు అందరిని ఆకట్టుకున్నాయి. ఇటీవల స్వర్గస్తులైన శ్రీ కే.వి రమణమూర్తి గారి కి నివాళి అర్పించారు. జడ్.పి చైర్మెన్ శ్రీ మజ్జి శ్రీనివాసరావు, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర శిష్టకరణ సభ్యులు శ్రీ సుధాకర్ పట్నాయక్, శ్రీ రేగ సురేష్, శ్రీ వాడ్రంగి వెంకటేష్, శ్రీ కుదుమ పరమేశ్వర, శ్రీ బగ్గ శ్రీరామ్ మూర్తి, శ్రీ కే.టీ వరప్రసాద్, శ్రీ ఎం.పి తిరుపతిరావు, చీపురుపల్లి శిష్టకరణ సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీ కుప్పిలి ఆనంద సాగర్ మాస్టర్, ఉపాధ్యక్షులు శ్రీ రఘుపాత్రుని శివప్రసాద్, శ్రీ రఘుపాత్రుని శీను, శ్రీ కుప్పలి సురేష్, కోశాధికారి శ్రీ కుప్పిలి శీను, ముఖ్య సలహాదారు శ్రీ కేశవరావు మాస్టర్, సంయుక్త కార్యదర్శి శ్రీ పురిటి రమణ, శ్రీ కుప్పిలి కాశీ, శ్రీమతి రేగులవలస సునీత తదితరులు పాల్గొన్నారు.

## సీతమ్మధార సంఘం పిక్నిక్

ఇ-పార్కులో 10/12/23 నాడు సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ నిర్వహించిన వనభోజన కార్యక్రమం జరిగింది. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ప్రభాకర్‌దాస్ ఆధ్వర్యంలో, ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ శంకర్ మరియు కార్యవర్గం సహకారంతో, జరిగిన ఈ కార్యక్రమంలో అఖిల భారత శిష్టకరణం సంఘం, ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు శ్రీ పోలు మహంతి ఉమామ హేశ్వరరావు, తదితర సభ్యులు పాల్గొన్నారు.

సంఘం సభ్యులు శ్రీ జీవీఎల్ నరసింహారావు, ఎం.పీ ని ఘనంగా సత్కరించారు. శ్రీ యూ.జె.ఎం రావు గారిచె పలువురు చిన్నారులకు బహుమతులు అందజేశారు. కవి శ్రీ శేఖర్మంత్రి ప్రభాకర్ గారు మరో అతిధిగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో శ్రీమతి కూరాడ పావని, శ్రీ బలివాడ హరిబాబు, శ్రీ బగ్గం శ్రీనివాస్, శ్రీ సదాశివుని లక్ష్మణరావు దంపతులు, శ్రీ సదాశివుని దీపక్ కుమార్, శ్రీ గండ్రేటి శ్రీనివాసరావు, శ్రీ సాలూరు మోహన్ రావు, శ్రీ బాలా పట్నాయక్, శ్రీ తిలక్ పట్నాయక్, శ్రీ సన్ మూర్తి, శ్రీ రవికుమార్, శ్రీ కిషోర్ కుమార్, శ్రీమతి రేణుక పట్నాయక్, శ్రీ పట్టపు సంధ్యారాణి, శ్రీమతి కామేశ్వరి దేవి, శ్రీ ప్రవీణ్ కుమార్, ఆర్టిఐ ఇన్స్పెక్టర్ శ్రీ రవి, శ్రీ శ్రీనివాస్, శ్రీ రమేష్ గారు, తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## అనకాపల్లి సమితి వనభోజనాలు

అనకాపల్లి శిష్టకరణ సమితి 17-12-2023న పిక్నిక్ నిర్వహించారు.

ఒక ప్రకటన లో అందరికి సమితి కార్యవర్గ సభ్యులు విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## హిరమండలం సంఘం వనభోజనం

అందరికీ నమస్కారం. శ్రీకాకుళం జిల్లా, హిరమండలం మండలంలో నిర్వహించిన వనభోజనం కార్యక్రమంపై నా స్పందన.

సుభలయ మెట్ట శ్రీ వేంకటేశ్వర స్వామి వారి తోటలో మన శిష్ట కరణ సంఘం ఆధ్వర్యంలో వనభోజనం ఏర్పాటు చేయడం జరిగింది.

నిజంగా ఒక్క క్షణం కూడా విసుగు కానీ, అలసట కానీ కలుగలేదు. ఉదయం తొమ్మిదింటికి తోటలోకి అడుగు పెడుతూనే వేడి వేడి ఇడ్లీ, వడలు, రెండు రకాల చట్నీలు, అల్పాహారం, ఘుమఘుమలాడే కమ్మని కాఫీ.

కార్యక్రమాలు మధ్యలో మధ్యాహ్నం రెండు కల్లా భోజనాలు ఉన్నాయి చూసారూ... వడ్డించే వారికి అలుపు లేదు కానీ, తినడానికి మాత్రం ఆయాసం వచ్చేసింది. రుచుల విషయం అయితే నాగేశ్వరరావు హోటల్ వాళ్ళు ..ఔరా! అనిపించారు. చికెన్ దమ్ బిర్యాని, బోన్ లెస్ చికెన్ కర్రీ, రైస్, వెజ్ బిర్యాని,మష్రూం కర్రీ, సాంబారు, పెరుగు మరి చెప్పొద్దూ, నోరూరించే కోన్ ఐస్ క్రీం కూడా!

సహజమైన ప్రకృతి ఒకవైపు అయితే పసందైన సినిమా పాటలకు ఉరిటి జయకృష్ణ డాన్స్ లు, మిమిక్రీ లతో అలరించారు. మంచి ఎంటర్టైన్మెంట్ ఇచ్చారు. ఆయనకు ప్రత్యేకమైన అభినందనలు.

సంఘ పటిష్ఠత కోసం సభ్యులందరూ మంచి సలహాలు, సూచనలు చేశారు. మన సంఘ పెద్దలు కొందరు వారి వ్యక్తిగత పనులమీద రాలేకపోయారు. వచ్చిఉంటే ఇంకా సరదాగా ఉండేది. సదాశివుని నాగేశ్వరరావు మాస్టారు, బెహరా శ్రీను బావగారు, వారి జోకులతో అందరినీ కడుపుబ్బ నవ్వించారు.

మన వాళ్లంతా కలిసి హౌసీ ఆడారు. నేను చాలా సంవత్సరాల తర్వాత హౌసీ ఆడాను. డబ్బులు కూడా గెలిచాను. అసలు విషయం... నేనూ మన యూత్ కుర్రోళ్లతో కలిసి డాన్స్ చేశా. చివరగా, ఎవరి వస్తువులు వారికి ఇచ్చి, అందరం ఇంటికి క్షేమంగా చేరుకున్నాం.

ఒక రోజు మొత్తం ఇంత ఆనందంగా గడపడం చాలా బాగుంది.

అల్లెన సురేష్ గారూ (ప్రెసిడెంట్) మళ్ళీ సంవత్సరం ఫ్యామిలీస్ తో పిక్నిక్ వేస్తే బాగుంటుంది మరి! ముఖ్యంగా మన కుర్రోళ్ళు వంశీ, సాయి, సునీల్, చైతన్య సహకారానికి ధన్యవాదాలు చెపితే, అవి చిన్నవే అవుతాయి.

*- జర్నలిస్ట్ రాజేష్, హిరమండలం, శ్రీకాకుళం జిల్లా.*

## అగనంపూడి సంఘం వన భోజనము

ఆగణంపూడి శిష్టకరణ సంఘంవారు తేదీ 24.12.2023న అప్పికొండలో కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేశారు. సర్వశ్రీ దశమంతరావు కృష్ణ, త్రినాథ్, గోపి, సుబ్రహ్మణ్యం అగనంపూడి, లంకెలపాలెం... ఉక్కునగరం కలిసి చేసుకున్న కార్తీక వనభోజనాలు... ఎప్పుడు కార్తీక మాసం అయ్యాక అందరూ అందుబాటులో ఉంటారని అభిమానంతో...పిలుస్తుంటారు.... గత వారం రోజులు నుండి, ప్రకృతి పులకరించే సముద్రపు తీరాన పురాతనమైన సోమేశ్వరదేవాలయం...ఈ దేవాలయానికి 1100 సంవత్సరాల చరిత్ర ఉంది.... శిల్పకళా శోభను ఉట్టిపడే, పురాతన కట్టడాలు, శివలింగానికి ఎదురుగా.లేపాక్షిలో మహానందిని మరిపించే... మహానంది సముద్రపు గాలులు వీచే అగనంపూడి బీచ్ ప్రక్కన విశాలమైన ప్రాంగణంలో ఈ వనభోజనాలు ఏర్పాటు చేయడం, ఆర్భాటం లేకుండా... ఏర్పాటు చేసిన ఈ వనభోజనాలు కళ్ళకు కట్టినట్టు చూపించారు....

అగనంపూడి, లంకెలపాలేం, కలిసి అనువుగా తీర్చిది దీనిబట్టి సంఘాలు ఎన్ని ఉన్నా... అగనంపూడి సంఘం వేరయ... అన్నట్టుంది... ఈ కార్యక్రమం లో... అగనంపూడి, లంకెలపాలెం, ఉక్కునగరం సంఘ నాయకులే కాకుండా.....

విశాఖపట్నం జిల్లా శిష్టకరణ సంఘం ప్రధాన కార్యదర్శి సర్వ శ్రీ బలివాడ హరిబాబు, బిజెపి మహిళా నాయకులు శ్రీమతి కూరాడ పావని, స్టీల్ ప్లాంట్ నాయకులు కూరాడ గోపాలకృష్ణ, పట్నాయక్ని రాజేశ్వర్ రావు, గోపి, అగనంపూడి నాయకులు దశమంతరావు కృష్ణ గారు త్రినాథ్ గారు సుబ్రహ్మణ్యం మరియు సంపూర్ణ కార్యవర్గం తో పాటు ముఖ్య అతిథులుగా విచ్చేసిన సత్యనారాయణ, రాష్ట్ర శిష్టకరణ సంఘం అధ్యక్షులు, పోలు మహంతి ఉమామహేశ్వరరావు, సినీ దర్శకులు దుగ్గివలస దివాకర్ స్టీల్ ప్లాంట్ నాయకులు దశమంతరావు ఆదినారాయణ, స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ లేబర్ నాయకులు, మంత్రి రవి, సన్ మూర్తి, శ్యామ్, ఏ టు జెడ్ కుమార్, గాజువాక శిష్టకరణ సంఘ నాయకులు సర్వ శ్రీ బలివాడ సత్యా రావు, బాసంగి తిరుపతి రావు, ప్రతాప్ శ్రీనివాసరావు, కరకవలస గౌరీ ప్రసాద్ రావు, నాగు మంత్రి వెంకటేష్, మణిపాత్రుని సత్యనారాయణ, డబ్బీరు హరి తో పాటు... సుమారు 300 మంది బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

*-శ్రీ బలివాడ హరిబాబు సౌజన్యం తో*



## కూర్మన్నపాలెం వనసమారాధన

కూర్మన్నపాలెం శిష్టకరణాల అసోసియేషన్ ఆధ్వర్యంలో దువ్వాడలో ఆదివారం 17-12-2023 నాడు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఎం గజపతిరావు మాట్లాడుతూ కూర్మన్నపాలెం అసోసియేషన్ ఆధ్వర్యంలో విశేష కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమని ఇతర శాఖలకు ఆదర్శనీయమని అన్నారు. ముఖ్యంగా విద్యా, వైద్య సేవలకు సహాయం చేయడం మంచి కార్యక్రమాలు అన్నారు.

ఈ సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కుర్మాన్నపాలెం అసోసియేషన్ కార్యదర్శి సర్వ శ్రీ డి సత్యనారాయణ, అధ్యక్షుడు శ్రీ గంగవరం గోపి, వివిధ సంఘాల ప్రతినిధులు శ్రీ మంత్రి శ్యాం ప్రసాదు, శ్రీ మంత్రి నరసింహమూర్తి, శ్రీ మంత్రి మోహన్ రావు పట్నాయక్, శ్రీ డి గురునాథం శ్రీ ఉల్లం ప్రసాద్, శ్రీ శేఖర మంత్రి శ్రీనివాసరావు, శ్రీ పొట్నూరి నాగేంద్ర, శ్రీ దుగ్గివలస దివాకర్, శ్రీ మానాపురం శివాజీ పట్నాయక్, శ్రీ ఎంపీ జనార్దన్, శ్రీ బాసంగి తిరుపతిరావు, శ్రీ బలివాడ సత్య రావు, శ్రీ కృష్ణారావు, శ్రీ శ్రీహరి, శ్రీ రాజేశ్వరరావు, శ్రీ బుచ్చిబాబు, శ్రీ మంత్రి గోపి, శ్రీ మంత్రి సంక నారాయణా, శ్రీ మానాపురం శ్రీనివాస్, శ్రీమతి డి కళ్యాణి, శ్రీమతి

## కెమిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ వారి పిక్నిక్

24-12-2023 ఆదివారంనాడు విశాఖపట్నంలోని ముడసరలోవ పార్కులో విశాఖ వాస్తవ్యులు శ్రీ లయన్ బగ్గాం శ్రీనివాసరావు అధ్యక్షులుగా ఉన్న స్మార్ట్ విశాఖ కెమిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో, ఆ సొసైటీ సభ్యుల, కుటుంబాల ఆత్మీయ పిక్నిక్ ఘనంగా జరిగింది. ఈ పిక్నిక్ నకు ముఖ్య అతిథిగా గౌరవ రాజ్యసభ సభ్యులు శ్రీ జీ.వి.యల్ నరసింహారావుగారు హాజరయినారు. సుమారు వెయ్యిమందికి పైగా హాజరయిన ఈ పిక్నిక్ నిర్వహణలో ప్రముఖ పాత్ర పోషించి జయప్రదం చేసిన సొసైటీ అధ్యక్షులు శ్రీ బగ్గాం శ్రీనివాసరావుకి అభినందనలు తెలియజేద్దాం.



# సౌభ్రాతృత్వ పుట — ఢిల్లీ

## ఢిల్లీ శిష్టకరణం ఆత్మీయ వనభోజనాలు

17-12-2023 ఆదివారంనాడు దేశరాజధాని ఢిల్లీ లోని తల్కటోరా గార్డెన్స్ వేదికగా ఢిల్లీ మరియు యన్.సి.ఆర్ ప్రాంత వాసులయిన శిష్టకరణాల మెగా పిక్నిక్ సంబరంగా జరిగింది. సుమారు 120 మందికి పైగా హాజరయిన ఈ పిక్నిక్ ఆద్యంతమూ ఆనందోత్సాహాలతో వేడుకగా జరిగింది.

150 మందికి ఏర్పాట్లు చేయడంజరిగింది. అయితే ఈ సంవత్సరం ఎక్కువమంది సీనియర్స్ మరియు చిన్నపిల్లలు ఎక్కువమంది హాజరయి సరదాగా గడిపారు. హాజరయినబంధువులతో కోలాహలంగా, డాన్సులతో, ఆటపాటలతో గడిపారు.

హాజరయిన కుటుంబాలన్నిటికి టీకప్పు సెట్ లు బహుమతిగా అందజేయడం జరిగింది. మహిళలందరికి గాజులు బహుమానంగా ఇవ్వడం సంతోషమనిపించింది. చంటి పిల్లలకు బాటిల్స్ అందించారు. లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ ఛైర్స్, కపుల్స్ గేమ్ తదితర ఆటలపోటీలలో విజేతలకు ఖరీదైన ఐస్ క్రీమ్ కప్ సెట్స్, గాజుగ్లాసులు పెద్ద సెట్లు తదితర బహుమతులందజేశారు. ముందుగావచ్చినవారికి రెండువేల రూపాయల విలువచేసే చక్కని నెక్లేస్ సెట్ బహుమతిగా అందించారు. బెస్టు కపుల్స్ కు బహుమతులిచ్చారు.

అతిథులందరూ ఉదయం 8-30గంకే రావడం ప్రారంభించారు. ఉదయం 9-30 గం కు గణేశ్ పూజతో పిక్నిక్ ప్రారంభించడంజరిగినది. చక్కని బ్రేక్ ఫాస్టు ఏర్పాటుచేశారు. అందరి పరిచయాలు అయిన తరవాత ఆటల పోటీలు జరిగాయి. రుచికరమైన శాఖాహార మరియు మాంసాహార భోజనం తరవాత సీనియర్ అతిథులకు మరియు శ్రీ జి.వి.జి యుగంధర్ గారికి సన్మానంచేయడం జరిగినది. ఈ పిక్నిక్ కి హాజరయిన వారిలో శ్రీ వి.వి రామకృష్ణారావు, డా. యస్.వి.ఏ.వి ప్రసాద్, శ్రీ యస్ మోహనరావు, శ్రీ కె శ్రీరామచంద్రమూర్తి, డా. ఆర్ నిఖిల్ కుమార్ పట్నాయక్, శ్రీ వి పండరి, శ్రీ జీ.ఆర్.కె రావు, శ్రీ శ్రీహర్ష, శ్రీ సంజయ్, శ్రీ కరకవలస శంకరరావు, శ్రీ సూర్యాపట్నాయక్, శ్రీ యస్ నరసింగరావు, శ్రీ రొంపల్లి ఉమారామలింగేశ్వరరావు, శ్రీ సదాశివుని చేతన్ కుమార్, శ్రీమతి బి గిరిజాదేవి, శ్రీ సీ.యే సుధీర్ డబ్బీరు, శ్రీమతి దశమంత్రి శిల్ప (శిష్టకరణంలేఖ పత్రికతరఫున), శ్రీ బి ప్రవీణ్ రావు, శ్రీ శ్రీనివాస్ పట్నాయక్, శ్రీ దశమంతరావు సుధీర్, శ్రీ డబ్బీరు ప్రభాకర్ పట్నాయక్, శ్రీ రాజేష్ కుమార్, శ్రీ రవిపట్నాయక్, శ్రీ డీ కే రామచంద్ర, శ్రీ యస్ వెంకటేష్ బాబు, శ్రీయస్ భాస్కరరావు తదితరులు వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

శ్రీ డబ్బీరు శివ భరత్ కుమార్, లీగల్ హెడ్, ఈ.డి కి, శ్రీ డబ్బీరు లక్ష్మణదాసు కి, శ్రీమతి డబ్బీరు మాధవిగారికి, ఆటపాటలలో పోటీలలో చురుకుగా పాల్గొన్న వారిలో శ్రీమతి ధనలక్ష్మి, శ్రీ భీమ, శ్రీమతి గీతాంజలి, శ్రీమతి గిరిజ, శ్రీమతి దుర్గ, శ్రీ శివ్యాంహరి, శ్రీ విజయకుమార్, శ్రీ లక్ష్మీపతి, శ్రీమతి లీనా ఇతర నిర్వాహకులు పిక్నిక్ జయప్రదంగా జరగడానికి సహాయపడ్డారు. వీరందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. సాయంత్రం టీ, అల్పాహారంతో జయప్రదంగా ముగిసింది. ఇన్ని సంవత్సరాలుగా ఢిల్లీలో ఉన్నా అందరినీ ఇలా కలుసుకోవడం ఆనందంగా ఉందని చాలామంది సంతోషం వ్యక్తంచేశారు.

చి. జియూా చేసిన డాన్స్ పెర్ఫార్మెన్స్, చి. రావుపల్లి ప్రణీత చేసిన క్లాసికల్ డాన్స్ మరియు సుధీర్ మున్నా లు చేసిన డాన్స్ లు ఆకట్టుకున్నాయి. చిన్నపిల్లల మ్యూజికల్ ఛైర్స్ సరదాగా ఉండింది.

శ్రీమతి డి శిల్ప శిష్టకరణంలేఖ పత్రిక గురించి అందరికి వివరించారు. డిజిటల్ లేఖపత్రికను ఉచితంగా ఎలా పొందవచ్చో తెలియజేశారు.

రెండునెలలనుంచీ అవిరామంగా అందరినీ ఆహ్వానిస్తూ, ముందస్తుగా ఏర్పాట్లు చేయడం తో సజావుగ జరిగినందుకు నిర్వాహకులకు లేఖ అభినందనలు.



# సౌభ్రాతృత్వ పుట — ఛత్తీస్గఢ్

## చత్తీస్ గఢ్ సభ్యుల నూతన సంవత్సర వేడుకలు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని చత్తీస్ గఢ్ శిష్టకరణం సభ్యులు వేడుకలు జరుపుకున్నారు. ప్రెసిడెంట్ శ్రీ మహేశ్వర్ నాగుమంత్రి మరియు జనరల్ సెక్రటరీ లంబూరు శ్రీనివాస 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

శ్రీ లంబూరు శ్రీనివాస గారు తెలుగు, హిందీ పాటలు అద్భుతంగా గానం చేయడం ప్రధాన హైలైట్‌తో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. శ్రీ.సదాశివుని భీష్మరావు గారు కృతజ్ఞతాభివందనం తెలిపారు.






# సౌభ్రాతృత్వ పుట — జార్ఖండ్



## జార్ఖండ్ శిష్టకరణం అసోసియేషన్ వనభోజనాలు

17-12-2023, ఆదివారంనాడు గిరిజన సాంస్కృతిక కేంద్రంలో శిష్టకరణం అసోసియేషన్, జార్ఖండ్ వార్షిక సదస్సు మరియు వనభోజన కార్యక్రమం నిర్వహించారు. జంషెడ్ పూర్, చక్రధర్ పూర్, రూర్కెలా, రాఖా మైన్స్ తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో సమాజ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం లో పిల్లలు, మహిళలు, వృద్ధులకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.

ఈ పిక్నిక్ ను నిర్వహించి విజయవంతం చేసిన అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఈశ్వర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీ సుధాకర్ రావు, కార్యదర్శి శ్రీ లోకేష్, కోశాధికారి శ్రీ బాబు పట్నాయక్ మరియు ఇతర బృంద సభ్యులను మనం అభినందిస్తున్నాము.



# సౌభ్రాతృత్వ పుట — పశ్చిమ బెంగాల్



## ఖరగ్పూర్ లో రైల్వే ఉద్యోగుల పదవీ విరమణ వేడుకలు

1) అనంతపట్నాయకుని ఉమేష్ రైల్వేస్ లో 27-07-1987 లో జాయిన్ అయ్యారు. పదవి విరమణ 31-12-2023 నా అయ్యారు. అతను 36 ఇయర్స్ సర్వీస్ కొనసాగించారు SERailway ఖర్గపూర్ వర్క్ షాప్ లో అకౌంట్స్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ అకౌంటెంట్ గా పదవి విరమణ గావించారు శ్రీ ఉమేష్ గారు ఖర్గపూర్ వర్క్ షాప్ లో స్పోర్ట్స్ ఈవెంట్ బాల్ బాడ్మింటన్ సెక్రటరీ గా కూడా కొనసాగారు ఎన్నో స్పోర్ట్స్ డిపార్టుమెంటుపరంగాను నేషనల్ లెవెల్ లో క్రీడాకారులనురైల్వేస్ నుండి ఇండియన్ రైల్వేస్ కబాల్ బాడ్మింటన్ టీం కి పంపించేవారు అతనికి శిష్ఠకరణ అసోసియేట్స్ నుండి రిటైర్మెంట్ శుభాకాంక్షలు తెలియజేయటం జరిగినది జాద్ధుమహంతి ఉమ గారు పుష్పగుచ్చం అతనికి ఇవ్వగ M S శేఖర్ గారు శాలువా తో అతని కి గౌరవించారు తదుపరి మంత్రి బాల గంగాధర్ గారు మోమెంటో ఇచ్చి శ్రీ ఉమేష్ గారు యొక్క సేవలను కొనియాడేరు శ్రీ ఉమేష్ గారు స్వర్గీయా కాంతారావు పట్నాయక్ గారి మనవడు మరియూ 103 సం ల చరిత్రగల ఖర్గపూర్ శిష్ఠకరణ సమాజమునకు లేట్ అనంత పట్నాయకుని కాంతారావు పట్నాయక్ గారు గౌరవ ప్రెసిడెంట్ గా కూడా వ్యవహారించారు.



2) Ch. వెంకటరమణ మూర్తి పట్నాయక్ గారు IIT ఖర్గపూర్ లో AMIE ఇంజనీరింగ్ చేసి రైల్వేస్ లో 23-12 -1986 లో జూనియర్ ఇంజనీర్ గా జాయిన్ అయ్యారు ముప్పైయేడు సంవత్సరముల సర్వీస్ పూర్తి చేసుకుని 31-12-2023 న గౌరవప్రధంగా Mr Ramprasd Bain చీఫ్ వర్క్స్ మేనేజర్ (CWM/KGP/S E Railway) అత్యున్నత ఆఫీసర్ చేతుల మీదుగా పదవి విరమణ ధ్రువపత్రం మరియు ఇతరాత్ర బహుమతులు ప్రసంశలు సహా ఉద్యోగుల ఖరతాళ ధ్వనులతో శుభాకాంక్షలుతో మీటింగ్ హాల్ ఆహ్లాధకరంగా శోభాయమానంగా తన గౌరవ రిటైర్మెంట్ స్వీకరించారు ఈ తరుణం లో శిష్ఠకరణ అసోసియేట్స్ గ్రూపు & శిష్ఠకరణ అసోసియేట్స్ టీం సభ్యులు ఖర్గపూర్ శిష్ఠకరణ కుల లీడర్స్ (శ్రీ :మంత్రి బాల గంగాధర్ గారు(ఐక్యవేదిక మరియు లేఖ కరెస్పాండంట్ టీం సభ్యులు), (శ్రీ : అంపలం రాజేష్ కుమార్ గారు ఐక్యవేదిక పేస్ బుక్, వాట్సాప్ అండ్ టెక్నికల్ స్పెషలిస్ట్ ), (శిష్ఠకరణ అసోసియేట్స్ గ్రూప్ సీనియర్ సభ్యులుమరియు శ్రీ లక్ష్మి గణపతి ఆలయ కమిటీ హెడ్ అయినటువంటి M S శేఖర్ గారు), (శ్రీ :M N మూర్తి గారు ఖర్గపూర్ మాలంచా బాలాజీ మందిరం ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు),(శ్రీ: జద్దుమహంతి ఉమ గారు శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ కమిటీ సభ్యులు) , (కంటు మహంతి ప్రసాద్ గారు శ్రీ లక్ష్మి గణపతి ఆలయ కమిటీ నిర్వాహకులు ), శిష్ఠకరణ యూత్ టీంకు ప్రతినిధులుగా వ్యవహరిస్తూ శిష్ఠకరణ అసోసియేట్స్ ఖర్గపూర్ తరపున శ్రీ వెంకట రమణ మూర్తి పట్నాయక్ గారికి శ్రీ :జద్దు మహంతి ఉమగారు పుష్పగుచ్చం అందించగా,శ్రీ :మంత్రి సుభాస్ శేఖర్ గారు గౌరవ శాలువాతో సన్మానించారు తదుపరి మంత్రి బాలగంగాధర్ గారు హ్యాపీ రిటైర్మెంట్ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో నూతన సంవత్సరం నుండి దిన దిన ప్రవర్ధమానంగా ముందుకు సాగాలని అదేవిధంగా వారి దంపతులు సామాజిక సేవలు సర్వీస్ లో ఉండగా ఎలా అందించేవారో శిష్ఠకరణ సమాజాభివృద్ధి కోసం మునుముందు కూడా ముందుండాలని వారిని ప్రసంశించి మోమెంటో అందజేశారు. అయితే శ్రీ V R M Patnaik gaari సతీమణి శ్రీమతి పార్వతీ పట్నాయక్ గారు ఖర్గపూర్ లో సూపరిచితులు గైనకాలాజిస్ట్ సీనియర్ రైల్వే డాక్టర్ గా పలుసేవలు అందిస్తూ ఉన్నారు ఖర్గపూర్ రైల్వే మెయిన్ హాస్పిటల్ కాకుండా పలు ప్రైవేట్ హాస్పిటల్స్ లో కూడా వీరు సర్వజనులకు వైద్య సేవలు అందిస్తూ ఉన్నారు అలానే బ్లడ్ డొనేషన్ క్యాంప్స్ కి హెడ్ గా వెళ్లి కూడా క్యాంప్స్ పర్యవేక్షిస్తూ అవుసరమైనప్పుడు ఉచితంగా కూడా మెడికల్ చెకప్స్ చేస్తూ ఉండటం వారి ఇరువురికి ఒక అలవాటు గా ఉండటం వారి గొప్పతనం మన అదృష్టం అనికూడా ఖర్గపూర్ ప్రజలలో ఒక గుడవిల్ ఉన్న డాక్టర్ గా గుర్తింపు పొంది ఉండడం శిష్టకరణం గా మనం ఆనందించవలసిన విషయం.



3) ఖర్గపూర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ఖరగపూరు శిష్టకరణ అసోసియేషన్ కోశాధికారి శ్రీ రఘుపాత్రుని దివాకర్ గారు 31-12-2023 వ తేదీన తన రైల్వే ఉద్యోగం నుండి రిటైర్ అవుతున్న సందర్భంలో శ్రీ దివాకర్ గారి దంపతులకు, శ్రీ వాడాడ ఉమామహేశ్వర్ రావు గారి దంపతులు శాలువా కప్పగా, శ్రీ మండాకురిటి మురళి గారి దంపతులు పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంలో శ్రీ దివాకర్ గారి దంపతులకు శ్రీ డీ.కే ఎస్.మహంతి గారి దంపతుల చేతులు మీదుగా సన్మాన పత్ర పటం అంద జేయడమైనది. శ్రీమతి డీ. అనురాధ గారు సన్మాన పత్రం చదివారు.ఈ సన్మాన సభలో శిష్టకరణ కుటుంబాలు మరియు శ్రీ దివాకర్ గారి అధికారులు, తోటి ఉద్యోగస్తులు మరియు బందు మిత్రులు సభకు హాజరై ఆ దంపతులకు తమ అభినందనలు తెలిపారు.ఈ సందర్భలో శ్రీ దివాకర్ గారు చక్కని విందు కూడా ఏర్పాటు చేయడం జరిగింది.ఆయన తన స్థిర నివాసానికి విజయనగరం వెళుతున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.









# సౌభ్రాతృత్వ పుట — కలం స్నేహితులు



## చిత్ర కవితలు

గ్రూప్ నియమానుసారం ప్రతి బుధ వారం చిత్ర కవితలు జరుగుతాయి. సభ్యులు ఒక చిత్రాన్ని చూసి, ఆలోచనాత్మకంగా వ్యక్తీకరించిన కవితలను 10 పంక్తులకు మించకుండా రాయాలి. 2023 డిసెంబర్ నెలలో చిత్ర కవితలు కార్యక్రమానికి ఇచ్చిన చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.

*- గౌరిప్రసాద్ కరకవలస, చిత్రకవిత నిర్వాహకుడు*
*అడ్మిన్స్ బృంద, కలం స్నేహితులు కళావేదిక*







## సాహితీ సేవ లో శిష్టకరణాలు – డిసెంబర్ 2023

1) ప్రముఖ సినీ నటుడు, రచయిత యల్.బి శ్రీరాం గారితో తన ప్రభాకిరణాల గురించి, సహృదయ సాహితి విషయాలు చర్చిస్తూ శేఖరమంత్రి ప్రభాకర్, సహృదయసాహితి అధ్యక్షుడు, విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన వేదిక వద్ద 12-12-23 నాడు, విశాఖలో.



2) 7-12-2023 నాడు శివానందలహరి పుస్తకావిష్కరణ సభలో సత్కారం స్వీకరిస్తూ శేఖరమంత్రి ప్రభాకర్.



3) కాలిఫోర్నియా వీక్షణం సాహితీ గవాక్షం వారి 136వ సాహితీ సమావేశం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 13-12-2023 నాడు ఘనంగా జరిగింది. కవి సమ్మేళనంలో "వీక్షణ కటాక్షం" శీర్షికతో పాల్గొని సన్మాన ప్రశంసలందుకున్న శరత్కవి డబ్బీరు వెంకట రమణమూర్తి.



4) 15-12-23 నాడు యస్పీ బాలు సంగీత విభావరి లో యస్పీ చరణ్ చేతుల మీదుగా శేఖరమంత్రి ప్రభాకర్ జ్ఞాపిక అందుకుంటున్న దృశ్యం.



5) 16-12-23 నాడు ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం యొక్క కవి సమ్మేళనంలో పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యారావు గారి చేతులమీదుగా శేఖరమంత్రి ప్రభాకర్ కు సత్కారం.



## సహృదయ సాహితి కవి సమ్మేళనం

3-12-2023 నాడు విశాఖపట్నం ప్రిజమ్ కళాశాల ఆవరణలో మన శిష్టకరణం సాహితీవేత్త, సహృదయ సాహితి సంస్థ అధ్యక్షులు శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ ఆధ్వర్యంలో, సహృదయ సాహితి బహుభాషా కవి సమ్మేళనంలో ఆరు వివిధ భాషలలో 20మంది కవులు పాల్గొని తమ అద్భుతమైన కవితలతో అలరించారు. ఇంతచక్కని కార్యక్రమం నిర్వహించిన సహృదయ సాహితి సంస్థకు, వ్యవస్థాపక అధ్యక్షులు శేఖరమంత్రి ప్రభాకర్ కి అభినందనలు.



## జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా సత్కారం

2023 నవంబర్ 16న జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఒడిశా యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షులు శ్రీ సుజ్ఞాన్ చౌదరి చేతుల మీదుగా "లివింగ్ లెజెండ్ అవార్డు" జ్ఞాపికతో సత్కారం అందుకున్న ఒడిశాలోని కోరాపుట్ కు చెందిన మన శిష్టకరణం సీనియర్ జర్నలిస్ట్ శ్రీ కె.సుధాకర్ పట్నాయక్ ను అభినందిస్తున్నాం. ఈ జ్ఞాపికపై గౌరవనీయ డాక్టర్ జస్టిస్ డీపీ చౌదరి, మాజీ ఎంపీ డాక్టర్ ప్రసన్నకుమార్ పట్నాని, యూనియన్ అధ్యక్షులు శ్రీ సుగ్యాన్ చౌదరి సంతకాలు చేశారు.

# వివాహ వేదిక



Vivaha Vedika
వివాహ వేదిక

Vivaha Vedika is a new initiative from Lekha. Being a sensitive subject, we are wary of the pitfalls in managing the function of match-making. We are, therefore, starting with just a handful of prospective brides and grooms. Please excuse us for any errors, omissions or misrepresentations. This will be an evolving initiative, and we will improve as the time goes by.

## Prospective Brides & Grooms



| | |
|---|---|
| పేరు | కృష్ణ లాధ |
| ఇంటిపేరు | కపిలి |
| తండ్రి పేరు | కె.గిరిధర్ పట్నాయక్ |
| గోత్రం | ఉలిశేశ్వర |
| పుట్టిన తేది | 22-Jun-1996 |
| నక్షత్రం | |
| ఎత్తు | 5' 5" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి మైఫిన్సర్ గ్లోబల్ సర్వీస్ |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | MBA |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | వినితా పాట్నాయక్ |
| ఇంటిపేరు | ముంగవాల్సా |
| తండ్రి పేరు | ఎం.శ్రీనివాస్ |
| గోత్రం | అత్రేస |
| పుట్టిన తేది | 31-Jul-1994 |
| నక్షత్రం | భరణి |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | ME / M.TECH |
| ప్రాధాన్యత | MTECH, పాన్ -ఇండియా, బెంగళూరు - ఐటి |

| | |
|---|---|
| పేరు | జోష్న |
| ఇంటిపేరు | దాసిమంత్రి |
| తండ్రి పేరు | డి.కె.వరప్రసాద్ రావు |
| గోత్రం | అల్సేషా |
| పుట్టిన తేది | 12-Aug-1992 |
| నక్షత్రం | శ్రావణ |
| ఎత్తు | 5' 5" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | వడోద్రా |
| విద్యార్హత | M.COM |
| ప్రాధాన్యత | డిగ్రీ+,,పాన్-ఇండియా, స్నేహపూర్వక కుటుంబం |



| | |
|---|---|
| పేరు | సురేంద్ర బాబు |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | రవి కుమార్ |
| గోత్రం | షాండిలయ |
| పుట్టిన తేది | 28-Sep-1993 |
| నక్షత్రం | శతభిష |
| ఎత్తు | 5'10" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | పాన్-ఇండియా, డిగ్రీ, |

| | |
|---|---|
| పేరు | నాగార్జున |
| ఇంటిపేరు | పెంటపతి |
| తండ్రి పేరు | పి.శ్రీ కృష్ణ మురళీ మోహన |
| గోత్రం | జమదగ్ని |
| పుట్టిన తేది | 18-Apr-1990 |
| నక్షత్రం | ఉత్తరాషాడ |
| ఎత్తు | 6' |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి ప్రతిభా విట్మోల్డ్ అంతర్జాతీయ |
| పనిచేసే స్థలం | రజ్మండ్రి, ఎపి |
| విద్యార్హత | MA |
| ప్రాధాన్యత | డిగ్రీ & పైన, పాన్-ఇండియా, |

| | |
|---|---|
| పేరు | సాయి సంతన్ |
| ఇంటిపేరు | బొర్రా |
| తండ్రి పేరు | భాను ప్రసాద్ |
| గోత్రం | కస్యాపొర్ధస్య |
| పుట్టిన తేది | 15-Oct-1994 |
| నక్షత్రం | శతభిష |
| ఎత్తు | 5'11" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రభుత్వం. సేవ |
| పనిచేసే స్థలం | భద్రచలం, ఎపి |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | డిగ్రీ+, మ్యాచింగ్ రాశి, నో-సాఫ్ట్‌వేర్, ఆంధ్ర |

| | |
|---|---|
| పేరు | కృష్ణ చైతన్య |
| ఇంటిపేరు | చౌదరి |
| తండ్రి పేరు | సి.హెచ్.వెంకటగిరి |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 28-Nov-1984 |
| నక్షత్రం | శ్రావణ |
| ఎత్తు | |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రభుత్వం. సేవ AP స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | B.COM |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | భాస్కర్ సంతోష్ |
| ఇంటిపేరు | పర్సురాంపురమ్ |
| తండ్రి పేరు | పి.రమేష్ |
| గోత్రం | కౌశ్వ |
| పుట్టిన తేది | 8-Aug-1994 |
| నక్షత్రం | మాఘ |
| ఎత్తు | 5' 8" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి ఇన్ఫోసిస్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | ME / M.TECH |
| ప్రాధాన్యత | బిటెక్+, ఉద్యోగి, వైజాగ్, విజయనగరం, శ్రీకాకుళం |

### GET MORE PROFILES ONLINE

This page contains only a handful of profiles, just to give you an idea of our repository. For more, visit:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*For more profiles, visit https://skiv.online/VivahaVedika/ ... For Queries, Contact: Naresh Dasimantri - 96405 67625*

# ప్రతిభాస్థలి

## శ్రీమతి నళిని మంగపతి గారి మండల కళ









శ్రీమతి కుప్పిలి నళిని గారు దివంగత శ్రీ మంగపతి రావు ఐ.ఎ. ఎస్. ఆఫీసర్ గారి భార్య. ఆమె తన పూర్తి సమయాన్ని కుటుంబ బాధ్యతలకు వినియోగిస్తూ కూడా తనలో వున్న ఆసక్తులకు అభిరుచులకు కూడా సమయాన్ని వినియోగిస్తారు. మండల్ ఆర్ట్ గా ప్రసిద్ధి గాంచిన జెంటాంగిల్ కళలో నళిని గారి ప్రావీణ్యం "లేఖ" మీతో పంచు కుంటున్నది. ఆమె తన కుమారుడు శ్రీ విజ్ఞాన్ తేజ్, కోడలు శ్రీమతి మైత్రి మరియు ఇద్దరు మనుమలతో కలసి హైదరాబాద్ లో నివసిస్తున్నారు. అలాగే రాయగడ (ఒడిశా లో) నున్న పెద్ద వ్యవసాయ భూముల వ్యవహారాలను చూసుకుంటారు. అక్కడ వున్న గిరిజనులకు మండల కళను నేర్పిస్తారు. దీనిని మొదట్లో తండ్రి తనయులిరువురు అభివృద్ధి పరచారు.

# భువన కరణం

## ఎయిర్ కమోడోర్ శ్రీ యుగంధర్





శ్రీ జి.వి.జి. యుగంధర్ ఇటీవల భారత వైమానిక దళంలో కమోడోర్ స్థాయికి ఎదిగారు. అందువలన అతనికి ఢిల్లీ శిష్టకరణం అసోసియేషన్ వారు సత్కరించారు. శ్రీ నౌపడా సత్యనారాయణ గారు అతనికి శాలువతో సత్కరించారు.

యుగంధర్ గారు డిశంబరు 22 వతేదిన 1969 లో జన్మించారు. ఈయన తల్లి దండ్రులు శ్రీమతి సత్యవతి గారు మరియు శ్రీ భూషణరావు గారు. ఈయన శ్రీకాకుళం లో పెరిగారు. తన విద్యాభ్యాసాన్ని పంచాయతీ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్తు పాఠశాలలో పూర్తిచేశారు.

అతను నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్ అందుకున్నారు. జె.ఎన్.టి.యు నుండి ఇంజనీరింగ్ పూర్తిచేశారు. ఐ.ఎ.ఎఫ్ లో ఏరోనాటికల్ ఇంజనీరు గా చేరారు. అతను భారతదేశంలోని వాయువ్య మరియు ఈశాన్య ప్రాంతాలలో వివిధ ఫీల్డ్ యూనిట్ లలో పనిచేశారు.

అతను ప్రధానమంత్రి, రాష్ట్రపతి మరియు విదేశీ ప్రముఖులను ఎయిర్ క్రూ ఆఫ్ వి.వి.వి.ఐ.పి. స్క్వాడ్రన్ గా తీసుకు వెళ్ళారు. ఆయన ఒక సంవత్సరం పాటు సూడాన్ లోని యునైటడ్ నేషన్స్ మిషన్ కు నియమించబడ్డారు. కొత్త హెలికాప్టర్ల ఇండక్షన్ కోసం రష్యాను రెండు సార్లు, యు.ఎస్.ఎ. ను మూడు సార్లు సందర్శించారు.

అతను వెల్లింగ్ టన్ లో ఇన్ సర్వీస్ స్టాఫ్ కోర్సు, ఎమ్. టెక్, (గోల్డ్ మెడల్ తో), మరియు హయ్యర్ కమాండ్ కోర్స్ లో భాగంగా మానేజ్ మెంట్ లో మాస్టర్స్ పూర్తి చేశారు.

అతను ఎయిర్ హెచ్.క్యూ లో రెండు సార్లు పోస్ట్ చేయబడ్డారు. పౌరవిమానయానంలో డైరక్టర్ జనరల్ ఎ.ఎ.ఐ.బి. గా నియమితులయ్యారు.

# ఆరోగ్యమస్తు

## మానసిక ఆరోగ్యమే మహాభాగ్యము

**అవగాహన - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు**

శరీర ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా సరిగ్గా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నట్లు. శరీరానికి జబ్బులు వచ్చినట్లే మనసుకు కూడా కొన్ని జబ్బులు వస్తాయి. వీటిని సకాలంలో గుర్తించి చికిత్స పొందడం ముఖ్యం. సమాజంలో మానసిక వ్యాధుల పట్ల సరియైన అవగాహన లేదు కనుక మానసిక స్థితి పై అవగాహన పెంచడానికి మరియు దాని ప్రాముఖ్యతను వివరించడానికి ప్రతి సంవత్సరము అక్టోబర్ నెలలో ప్రపంచ మానసిక సమస్యల వారోత్సవాలు జరుపుతారు. చెప్పుకోలేని మనోవేదంతో ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది కృంగిపోతున్నారు. జీవితంలో పరిష్కారం కానీ ఎన్ని సమస్యలున్న మానసికంగా దృఢంగా ఉంటే వాటిని అధిగమించవచ్చును. ఈ ఏడాది నినాదం ఏమనగా "మానసిక ఆరోగ్యము సార్వత్రిక మానవ హక్కు". ఈ మానసిక సమస్యలకు వయోభేదం గాని లింగ బేధం గాని లేదు. యువతలో కూడా ఎక్కువగా వస్తున్నట్టు అంచనా.

మానసిక వ్యాధుల లక్షణాలు ఏమనగా –

జ్ఞాపకశక్తిలో మార్పులు, ప్రవర్తనలో మార్పులు, ఆకలి ఎక్కువగా గాని తక్కువ గాని ఉండడం, నిద్ర కూడా ఎక్కువగా గానీ, తక్కువగా గానీ ఉండడం, నీరసం నిస్సత్తుగా దేని మీద ఆసక్తి లేకపోవడం, బ్రాంతులకు గురి అవ్వడం వలన కనిపించని వాటిని కనిపిస్తున్నాయని, వినిపించని మాటలను వినిపిస్తున్నాయని అని అనడం, ఒంటరిగా ఉండడం, తనలో తనే మాట్లాడుకోవడం, నవ్వడం, ఏడవడం అప్పుడప్పుడు ఎక్కువగా మాట్లాడటం లేదా మౌనంగా ఉండడం, ఆకారణంగా కోప్పడడం, తగాదాలు పెట్టుకోవడం, పొగ, మద్యము మాదకద్రవ్యాలు వంటి దుర అలవాట్లకు బానిస అవ్వడం, దేని మీద ఏకాగ్రత లేకపోవడం, అదే పనిగా మనసులో అనేక ఆలోచనలు రావడం.

కారణాలు ఏమనగా -


నేటికీ గ్రామాలలో ఈ మానసిక సమస్యలపై అనేక అనుమానాలు, అపోహలు మూఢనమ్మకాలు ఉన్నాయి. పెళ్లి కాకపోవడం, ఉద్యోగం లేకపోవడం, మానసిక సమస్యలను త్వరగా గుర్తించలేకపోవడం, మానసిక సమస్యలతో బాధపడుతున్న అని నలుగురికి తెలిస్తే చిన్న చూపు చూస్తారని అపోహ. ఊహించినంత మార్కులు గాని ర్యాంక్ రాలేదని పిల్లలు ఆత్మహత్య ప్రయత్నాలు, నిరాశ నిస్పృహలకు గురిఅవ్వడం, మరి కొందరు ఉన్మాదులుగా మారడం, సామాజిక మాధ్యమాలకు పూర్తిగా అలవాటు పడడం, ప్రస్తుత సమాజంలో ఉరుకుల పరుగుల జీవితములో గడిపి ప్రశాంతత లేకపోవడం. కష్ట సమయంలో కుంగిపోకుండా ఉంటే మెదడు సరిగ్గా పనిచేసి కెమికల్స్, హార్మోన్స్ విడుదలయి మెదడుకు తగినంత ప్రశాంతత ఏర్పడుతుంది. బాల్య అనుభవాలు, కుటుంబ వాతావరణము, అసమానతలు, మొదలగునవి. మానసిక సమస్యలను ఒక లోపంగా గాని ఒక శాపంగా గాని ఎంత మాత్రం పరిగణించకూడదు.

నివారణ ఏమనగా -

మానసిక ప్రశాంతతకు యోగా చేయడము, కుటుంబము మిత్రులతో, బంధువులతో మంచి సంబంధాలు కలిగి ఉండడం, ఒత్తిడి, నిరాశ నిస్పృహలకు దూరంగా ఉండడం, ఇష్టమైన హాబీలు జిమ్, సంగీతం వినడం వంటివి చేయాలి. మద్యం, పొగ, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి. మన సమస్యలను మన యోగక్షేమాల గురించి ఆలోచించే సన్నిహితులతో పంచుకోవాలి, యెగా వ్యాయామం వంటివి చేయాలి. కుటుంబంలో ఎవరికైనా మానసిక సమస్యలు ఉంటే జన్యుపరంగా వచ్చే అవకాశం ఉంటుంది.

చికిత్స ఏమనగా -

ఈ మానసిక సమస్యలను ప్రారంభంలోనే గుర్తించి మానసిక వైద్యున్ని సంప్రదించాలి. ప్రశాంత జీవితం గడుపుతూ నిరాశ నిష్పృహాలకు దూరంగా ఉండాలి. యోగ వ్యాయామము చేయాలి. అవసరమైతే కొన్ని రకాల రక్త పరీక్షలు చేయాలి. మానసిక వైద్యుని వద్ద కౌన్సిలింగ్ తీసుకోవాలి. మందులు కరెంటు చికిత్స మానసిక వైద్యున్ని పర్యవేక్షణలో జరుగుతుంది, దీని కోసం ప్రభుత్వము, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టి కృషితో నివారించవచ్చును.




పై విధంగా మానసిక సమస్యలపై ది పి.ఎం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా, విశాఖ జిల్లా

---

## KR'S యోగ ఇన్స్టిట్యూట్, హైదరాబాద్






శ్రీమతి నాగుమహంతి కీర్తి పట్నాయక్ (పట్నాయకుని) హైదరాబాద్ లో KR'S యోగ ఇన్స్టిట్యూట్ స్థాపించి ఎంతోమందికి శరీరాకృతి తో పాటు ఆరోగ్యవంతమైన బంగింమలతో, శరీరంలో పేరకుపోయిన కొవ్వును మరియు పొట్టను తగ్గించుటకు తగిన సూచనలు, సలహాలుతో పాటు యోగా ట్రైనర్ మాస్టర్ గా కీర్తి.. కీర్తిప్రతిష్టలు సంపాదించుకుంటుంది.

ఈమె శిక్షణలో ఒక ప్రత్యేకత, గర్భిణీ స్త్రీలకు ప్రసవ సమయంలో ఎటువంటి నొప్పి లేకుండా, వీలున్నంతవరకు సిజేరియన్ ఆపరేషన్ లేకుండా, తగిన చిట్కాలు, యోగ చేయిస్తారు.

సంప్రదించండి: నాగుమహంతి కీర్తి పట్నాయక్, 24-134, విమల దేవి నగర్, సి.సి.పి.ఎల్ బ్యాక్ సైడ్, ఆనందబాగ్, మల్కాజ్ గిరి, హైదరాబాద్.

ఫోన్:7989834436

---

# భూగ్రహాన్ని కాపాడుదాం

## టాంజానియా జాంజిబార్ లో తాబేళ్లకు వైద్యసేవలు

ఎన్నో రకాల జీవులు నివసిస్తున్న భూగ్రహాన్ని రక్షించుకోవడానికి పలు రకాల ఆసక్తికరమైన మార్గాలున్నాయి. ఢిల్లీకి చెందిన శ్రీ సాయి అఖిలేష్ మరియు శ్రీమతి శారద ఇటీవల టాంజానియలోని జాంజిబార్ లో బర్కా నేచురల్ అక్వేరియం ను సందర్శించారు. గాయపడిన మరియు పట్టిన తాబేళ్ళను అక్వేరియంకి దానం చేస్తారు. అటువంటి తాబేళ్ళకు ఇక్కడ జాగ్రత్తగా వైద్యం చేస్తారు. వైద్యం చేసే సమయంలో యాత్రికులు వీటితో ఈత కొట్టవచ్చు, ఆడుకోవచ్చు. వైద్యం అనంతరం వీటిని సముద్రంలోకి వదలివేస్తారు. శ్రీ సాయి అఖిలేష్ మరియు శ్రీమతి శారద, శ్రీమతి వసంత మరియు దివంగత వింగ్ కమాండర్ శ్రీ కొండవలస అరుణ్ పట్నాయక్ ల కుమారుడు, కోడలు.





# మన సంపదలు

## సూఫీ మార్గము



*గిరిధర్ గారు, సిద్ధ గురువులు శ్రీ బదరీ నారాయణ గారు మరియు శ్రీ లెస్లీ టెంపుల్ థరెన్సన్ లు అనుగ్రహించిన ఆధ్యాత్మిక అన్వేషకుడు.*

ఆత్మ సంస్కారాలను ఒక జీవిత కాలం నుండి తదుపరి జీవిత కాలం వరకు తీసుకువెళుతుంది. ఆత్మసాక్షాత్కారము పొందాలంటే సాధకుడు దోషరహితంగా ఉండాలి. ప్రతి జీవితం సాధకునికి తన సంస్కారాలను మెరుగుపరచుకోవడానికి ఒక అవకాశం. మునుపటి రచనలలో రజో గుణాన్ని మరియు అహంకారాన్ని విడిచిపెట్టాల్సిన అవసరం ఉందని చర్చించబడింది. సాధారణంగా సత్వగుణ వ్యక్తులు మాత్రమే సాధకులు అవుతారు. (వాస్తవానికి దీనికి మినహాయింపులు ఉండవచ్చు). అట్టి వారికి ఈ జన్మకే వారి సంస్కారాలు చాలా వరకు శుభ్రమవుతాయి. అయితే సంస్కారాలు లోతుగా పాతుకుపోతాయి మరియు అహం మరియు మనస్సుపై చాలా సూక్ష్మంగా ప్రభావితము చేస్తాయి. ఒక వ్యక్తి కోపాన్ని, అసూయ మరియు అటువంటి లక్షణాలను ప్రదర్శించనప్పటికీ, సంస్కారాలు చాలా సూక్ష్మ స్థాయిలో ప్రభావితము చేసి సాధకునికి మొండి అభిప్రాయాన్ని కలిగిస్తాయి.

సాధకులు సాంఘిక అభిప్రాయాలు మరియు వ్యక్తిగత అభిప్రాయాల ద్వారా చలించకుండా సమానత్వం కలిగి ఉండటం ముఖ్యం. మరియు ఇతరులు ప్రదర్శించే ఏ స్వభావానికైనా నిజమైన సాక్షిగా మారాలి. ఇక్కడే నిష్కళంకత పరిగణలోకి వస్తుంది. సాధకులు అన్ని పక్షపాతాలను కూడా వదిలివేయాలి. ఆత్మసాక్షాత్కారము పొందిన వ్యక్తి ప్రతి ఒక్కరిని ఆమోదకరిస్తూ ఉంటారు. ఆత్మసాక్షాత్కారము పొందిన యోగి వ్యక్తి వ్యక్తిత్వాన్ని చూడగలడు. అతడు పరిణామ క్రమములో దిగువ స్థాయిలో ఉన్నవారిలో, వారు ఎలా మెరుగుపడగలరో చూడగలడు మరియు అతను వారిలో మెరుగైన పరిణామాన్ని మాత్రమే కోరుకుంటాడు. ఆత్మ సాక్షాత్కరము పొందినవారు అటువంటివారు. అపఖ్యాతి పాలైన వారి పట్ల కూడా వారు దయ చూపుతారు. ఒక వ్యక్తి పరిణామ చక్రంలోఎక్కడున్నాడో అర్థం చేసుకోగల సామర్థ్యం వారికి ఉంది. దయను ఆచరించడం ద్వారా అటువంటి నిష్కళంకతను పొందవచ్చు. సాధకులు దయని తమతోనే ఆచరించడము ప్రారంభించాలి. సాంప్రదాయిక జ్ఞానం ప్రకారం, ఒక వ్యక్తి స్వయంక్రమశిక్షణని కలిగి ఉండటానికి తనతో కఠినంగా ఉండాలి. ఇది తమలో తాము విమర్శనాత్మక స్వభావం గల మనస్సును కలిగిస్తుంది. ఏది ఏమైనప్పటికీ, ఆధ్యాత్మిక జీవి ప్రతి ఒక్కరినీ అంగీకరించగలగాలి కాబట్టి సాంప్రదాయిక జ్ఞానానికి విరుద్ధంగా ఒక వ్యక్తి తన స్వంత తప్పులను మరియు పనితీరు లేని పరిస్థితులను క్షమించగలగడము నేర్చుకోవాలి. తనలోని దైవత్వాన్ని, దయను చూసి వెలిబుచ్చుకోవాలి. మనల్ని మనం క్షమించుకోగలిగినప్పుడు, మనం ఇతరులుని కూడా నిజంగా క్షమించగలము. ఇది చాలా సూక్ష్మంగా ఉంటుంది మరియు పదాలలో వ్యక్తీకరించబడినప్పుడు నిష్కళంకతని సాధించే ప్రక్రియను స్పష్టంగా సూచించకపోవచ్చు.

సాధకులు మాట్లాడే ప్రతి విషయం నిజంని సూచించాలి. సాధకులు ఇతరుల వైఖరి పట్ల, తన సొంత వైఖరి పట్ల విముఖత చూపకూడదు. అటువంటి అనుకూలమైన దృక్పథంలో వ్యక్తిత్వం పెరుగుతుంది. ఒక వ్యక్తి తనను మరియు తన సామర్థ్యాన్ని తన ప్రస్తుత వ్యక్తిత్వం కంటే భిన్నంగా చూడగలగాలి. ఇక్కడే అన్ని ఆధ్యాత్మిక బోధనలు తనను తాను, తన స్వంత మనస్సు, అహం మరియు బుద్ధికి భిన్నంగా చూడమని అడుగుతున్నాయి. ఒక వ్యక్తి తనపై మరియు ఇతరులపై ఈ దయను ఆచరించినప్పుడు, అతని బుద్ధి స్వయంచాలకంగా మెరుగుపడుతుంది, మరింత పెరుగుతుంది మరియు మరింత నిష్కళంకతను పొందుచేసుకుంటుంది.

# మీ మాట!

## సంతోష సంబరం

చాలా సంతోషం... 3 వత్సరములు నింపుకుని 4 వ వత్సరములో అడిగిడుతున్న శిష్టకరణ లేఖను ఈ విధంగా అందరిచేతను ఆదరించేలా చేసిన లేఖ టీమ్ కు అభినందనలు.

అందరము మనమే అందులో నేను
అందరిచేత చదివిస్తూ..
ఎన్నోవిషయాలు తెలియచేస్తూ
శిష్ట కుటుంబాలలో ఒకటిగా
శిష్టకరణం లేఖ గా
అందరిహృదయాలను దోచేస్తూ
నెల.. నెలా.. మనముందుకు
లేఖా బృందం కృషితో సాగాలిముసుముందుకు

*- గౌరిప్రసాదరావు. క*

*కలం స్నేహితులు కళా వేదిక, అడ్మిన్స్ బృందం*

## మూడు వసంతాలకు అభినందనలు

రెండు భాషల్లో వెలువడుతున్న మన శిష్టకరణ లేఖ మన జాతికి ఒక ఆశాకిరణం.

దేశ వ్యాప్తంగా ఉన్న మన శిష్టకరణ బంధువుల సమాచారం, వారి ప్రతిభా విశేషాలు, ఇతర సమాచారం ఎంతో విపులంగా, విశదీకరిస్తున్న లేఖ పత్రిక నిర్వాహకులకు, సంపాదకులకు, అందరికీ పత్రిక మూడువసంతాలు ముచ్చటగా పూర్తి చేసుకున్న తరుణంలో నా హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు, ధన్యవాదాలు.

*- శేఖరమంత్రి ప్రభాకర్, విశాఖపట్నం*

## నిజంగా అద్భుతం

ఇది నిజంగా అద్భుతం, మీ అంకిత భావానికి నిదర్శనం. మన లేఖ టీం అందరికీ అభినందనలు..

*- శ్రావణ్ రాయగడ, చెన్నై*

*"మీ మాట" అనేది పాఠకులు వారి అభిప్రాయాలు, సూచనలు మరియు అటు మన సమాజం నుండి గానీ ఇటు లేఖ నుండి గానీ వారి ఆకాంక్షలను వ్యక్తీకరించడానికి ఒక పేజీ.*

*మీ ఉత్తరము మీకు వీలుని బట్టి ఆంగ్లం, తెలుగు లేదా రెండింటిలోనూ ఉండవచ్చు. మీరు మీ ఉత్తరాన్ని ఈమెయిల్‌కి lekha@kiv. online లేదా WhatsApp 8712715448 లేదా 8074800939 పంపవచ్చు.*

# ఐక్యవేదిక కాలమ్

## త్వరలో వస్తోంది...

# లేఖ ఏన్యువల్ అవార్డ్స్

### కార్యక్రమ నిర్వహణ...

- ఉత్సవ వాతావరణంలో సగం రోజు
- దేశం నలుమూలల నుండి విజేతలు, ఆహ్వానితులతో

### విజేతల ఎంపిక...

- తటస్థ నామినేషన్ ప్రక్రియ ద్వారా
- న్యాయ నిర్ణేతల ప్యానెల్ ఆధ్వర్యంలో



### గుర్తింపు, ప్రోత్సాహం పొందుతూ ...

- దాతలు, లోకోపకారులు
- కవులు / రచయితలు
- వ్యవస్థాపకులు, వ్యాపారవేత్తలు
- కళాకారులు
- యూట్యూబర్లు
- వార్తల్లో వచ్చినవారు
- కుల దిగ్గజాలు

## మరిన్ని వివరాల కోసం

## వివిధ వేదికలపై ప్రకటకనలకై వేచి ఉండండి


### లేఖ సంపాదకీయ బృందం

| | | |
|---|---|---|
| ముఖ్య సంపాదకులు | : | జన్నుమహంతి చంద్రబాబు (80748 00939) |
| ముఖ్య ప్రచురణకర్త | : | ఆదివిష్ణు వందన (80560 18566) |
| ఉప సంపాదకులు | : | రవి కరకవలస (96522 33372) |
| ఉప ప్రచురణకర్త | : | దశమంతరావు శిల్ప |
| సహ సంపాదకులు | : | మంత్రి నరసింహారావు (87127 15448) |
| | | ఆవిలాల శ్రీధర్ (7075735811) |
| | | ఆర్తి పట్నాయక్ (83191 11213) |
| గౌరవ సంపాదకులు | : | సదాశివుని లక్ష్మణరావు (92477 83307) |
| వ్యవస్థాపక ప్రచురణకర్త | : | శేఖరమంత్రి నరహరినాథ్ (98814 03533) |

### అంతర్జాలంలో ఐక్యవేదిక

https://skiv.online
https://sistakaranam.org
కో-ఆర్డినేటర్:
భరత్ వికాస్ ((71717 82976



https://skiv.online/VivahaVedika
కో-ఆర్డినేటర్:
నరేష్ డి (96405 67625)

https://www.facebook.com/sistakaranam.community
కో-ఆర్డినేటర్:
యజ్ఞ వివేక్ (63018 56878)